సూర్య 18వ వసంతంలోకి ...

www.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 20 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 89

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.షష్ఠి ఉ.9.09, హస్త రా.7.50, వర్జ్యం ఉ.4.42 నుంచి 6.28 వరకు

రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.24 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

# కుంభమేళా

- మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ
- ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది
- ఎన్నికల ప్రక్రియను ఈసీ పటిష్ఠం చేస్తోంది

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ప్రపంచ దేశాల ప్రజలు ప్రయాగ్‌రాజ్‌కు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. కుంభమేళాకు పెద్ద సంఖ్యలో వస్తున్న యువతను అభినందించారు. దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని చెప్పారు.



6లో

## గత విధ్వంసం మరిచేలా

# 3 రెట్ల అభివృద్ధి

### విశాఖ స్టీల్‌కు రూ.11,440 కోట్లు సపోర్ట్ చేశాం : షా

- అమరావతికి ప్రపంచ బ్యాంకు, హడ్కో నిధులు
- 2028 నాటికి గోదావరి నీళ్ళు రాష్ట్రం అంతా అందేలా చర్యలు
- హైడ్రోజన్ ఎనర్జీ ప్లాంట్ 2 లక్షల కోట్లు



2లో

# నేడే అగ్రరాజ్య అధ్యక్ష పీఠంపై ట్రంప్

- బాధ్యతలు చేపట్టగానే 100 కీలక ఆర్డర్స్‌పై సంతకం
- బర్త్ రైట్ పౌరసత్వంను రద్దు చేసే అవకాశం
- మెక్సి కో -కెనడా దేశాల దిగుమతులపై సుంకాలు పెంపు
- అక్రమ వలసదారులను బహిష్కరించాలని నిర్ణయం



6లో

## అమల్లోకి గాజా శాంతి ఒప్పందం



### చివరి వరకు ఇజ్రాయెల్ దాడులు!

స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకే ఇది అమల్లోకి రావాల్సి ఉండగా.. దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కావడంతో తొలుత శాంతి ఒప్పందం అమలుపై సందిగ్ధత నెలకొంది.

6లో

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు

- వాక్ స్వాతంత్ర్య పరిమితులను దాటాయని ఆరోపణలు
- జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని ఫిర్యాదులు



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఏ విపత్తొచ్చినా గుర్తొచ్చేది

# ఎన్డీఆర్ఎఫ్

- హుదుద్, బుడమేరు వరదల సమయంలో ప్రత్యక్షంగా చూశా
- శాంతిభద్రతల రక్షణలో కేంద్ర మంత్రి అమిత్‌షా పనితీరు భేష్
- ఉగ్రవాద, నక్సల్ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు
- కేంద్ర సాయంతో రాష్ట్రం వెంటిలేటర్‌పై నుంచి బయటపడింది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఎక్కడ ఏ విపత్తు వచ్చినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్. వరదలు, అగ్ని ప్రమాదాలు, అడవుల దహనం, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ రక్షణ చర్యలతో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. దేశంలో లక్షల మంది ప్రాణాలను ఎన్డీఆర్ఎఫ్ బలగాలు కాపాడుతున్నాయి.



2లో

## గిరిజనులు వ్యాపారంలోకి

# ప్రవేశించాలి



2లో

- గిరినులు, ఆదివాసీల ఉత్పత్తులకు మార్కెట్లో అధిక డిమాండ్
- సేంద్రీయ ఆహారానికి, ఇతర ఉత్పత్తులకు విపరీతమైన డిమాండ్
- సనాతన పద్ధతులను పాటిస్తూ నిరాడంబరంగా జీవించడమే ఆదివాసీల గొప్పదనం

## హైదరాబాద్‌లో భారీ

# ఐటీ పార్క్

### రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం


- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి
- క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం చర్చలు



3లో

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.

## అంతా ఇంతే!




కూటమి అంటేనే ఒకరికొకరు సాయం చేసుకోవడానికే కదా

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

# దుర్భరం



- పథకాలు అమలులో వెనక్కి తగ్గం
- ప్రభుత్వ పథకాలపై దుష్ప్రచారం
- గతంలో ఉన్న ఏ పథకాలు ఎత్తివేయడం లేదు
- మంత్రి జూపల్లి కృష్ణారావు

వివరాలు-3లో

## అగ్రకుల అధికారంలో

# బీసీలు వెనుకబాటు

- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌తో బీసీలకు అన్యాయం
- ఖిలషాపూర్ నుంచి వరంగల్ వరకు సైకిల్ యాత్ర ప్రారంభించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ల కోసం
- బీసీ ఆజాది, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో హలో బీసీ ఛలో వరంగల్ ఫిబ్రవరి 2న భారీ బహిరంగ సభ
- పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చిన తీన్మార్ మల్లన్న
- బీసీలందరూ ఏకం కావలసిన సమయమిది : బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు
- ప్రభుత్వం మొద్దు నిద్ర లేపేందుకే సైకిల్ యాత్ర : బత్తుల సిద్దేశ్వర పటేల్



3లో

బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని దానికి కారణం అగ్రకులాల ఆధిపత్యమే కారణమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.

## 26 నుంచే ప్రభుత్వ

# పథకాల జాతర



3లో

- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలు
- వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణలో 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## గ్రామల్లోనూ విపత్తు నిర్వహణ

# బృందాల ఏర్పాటు

- అమిత్ షా సూచనలతో అత్యవసర సమయంలో స్పందించేలా శిక్షణ
- జాతీయ విపత్తు నిర్వహణ బృందాలతో సమన్వయం చేసుకుంటాం
- గత ప్రభుత్వ విపత్తు నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగాం
- క్యాంపస్ ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విపత్తు నిర్వహణ గ్రామ స్థాయిలోనూ జరగాలి. ప్రతి పంచాయతీలోనూ అత్యవసర సమయంలో వేగంగా స్పందించేందుకు విపత్తు నిర్వహణ బృాఎందాలు అవసరం అని చెప్పిన కేంద్ర హోం శాఖమంత్రి శ్రీ అమిత్ షా గారి మాటలు సదా ఆచరణీయం.



2లో



# ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కూడు గూడు గుడ్డ ... గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువైందని, అట్లాంటి ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ క్యాలెండర్ ను మంత్రి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు.

పేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందని అన్నారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్ను బలోపేతం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పే దవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గారెంటీలు పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది అని దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సీనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భారీ ఐటీ పార్క్

● రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

● 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి ● క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం చర్చలు సఫలం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: సింగపూర్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్ లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్ లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్కును అభివృద్ధి చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సింగపూర్ లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ ఈ నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.. క్యాపిటల్ ల్యాండ్ నిర్ణయాన్నిస్వాగతించారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల కు పెరుగుతున్న డిమాండ్ను అందుకునేలా అన్ని సౌకర్యాలను ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా గౌరీ శంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో అంతర్జాతీయ టెక్ పార్క్ అవాన్స్ హైదరాబాద్, సైబర్పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ



ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.



# 26 నుంచే ప్రభుత్వ పథకాల జాతర

● రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ● వ్యవసాయ యోగ్యమైన భూములకు షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్దిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహలు, అనుమానాలు పెట్టుకోకండి. గ్రామసభలోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. అలాగే చెరువులు, అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం. టూరిజం అభివృద్ధితో ఎర్రుపాలెం మండల ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోంది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీద్రంపేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. బనిగండ్లపాడులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకువస్తాం. బనిగండ్లపాడుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కాలేజీ తీసుకువచ్చి మాజీ మంత్రివర్యులు శీలం సిద్ధారెడ్డి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. కట్టలేరుపై బ్రిడ్జి నిర్మిస్తాం. మధిర లింకు రోడ్డు ఎర్రుపాలెం నుంచి బనిగండ్లపాడుకు రోడ్డు విస్తరించి బనిగండ్లపాడును సెంటర్ పాయింట్గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. బనిగండ్లపాడులో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎర్రుపాలెం 50 పడకల ఆస్పత్రితో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని చెప్పారు

# ఓబీసీలకు అన్యాయం జరిగితే సహించం

● న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ద్వారా సాధించుకోవాల్సిన సమయం ఇది

● బీసీ ఉద్యమం కీలక దశకు చేరుకున్నది ● బీసీ లందరూ పార్టీలకు అతీతంగా ఉద్యమాలను ఉధృతం చేద్దాం

● ఈ నెల 28న ఓబీసీ డిమాండ్ల సాధనకై బీసీ కుల సంఘాల సమావేశం

● బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఓబీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. వారి న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ద్వారా సాధించుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. ఆదివారం విద్యానగర్లోని బీసీ భవన్లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్ మారేష్ సభా అధ్యక్షతనఈ నెల 28వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు విజయవాడ నందు ఓబిసి డిమాండ్ల సాధనకై 80 పైగా కుల సంఘాలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా పోస్టర్ రిలీజ్ చేయించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ విజయవాడలో జరగనున్న కుల సంఘాల సమావేశానికి ప్రతి ఒక్క కులం నుండి ప్రాతినిధ్యం ఉండాలని పిలుపునిచ్చారు జాతీయ స్థాయిలో ఓబీసీలకు న్యాయం జరగాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఓబీసీలకు న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ద్వారా సాధించుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని తెలియజేశారు బీసీ ఉద్యమం కీలక దశ్యక చేరుకున్నదని బీసీ లందరూ పార్టీలకు అతీతంగా ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు ఓబీసీ డిమాండ్ల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు. బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వే షన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపీ స్టేట్ బీసీ కమిషన్ మెంబర్ డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న బీసీలకు రాజ్యాంగఫలాలు పూర్తిస్థాయిలో దక్కకపోవడం దురదృష్టకరమని దీనికి ప్రధాన కారణం రాజ్యాధికారానికి బీసీలు దూరంగా ఉండటమేనని తెలియజేశారు రాజ్యాధికారం లేని జాతులు ప్రజాస్వామ్యంలో బానిసలుగా బ్రతకవలసిందేనని ఇప్పటికైనా బీసీ లందరూ బానిస సంకెళ్లు తెంచుకొని ఆత్మగౌరవంతోమేము సగం మాకు సగంఅనే నినాదంతో ముందుకు కదలాలని పిలుపునిచ్చారు కేంద్ర స్థాయిలో ఓబీసీలకు జనాభా పరంగా 56% పైగా రిజర్వేషన్లు కల్పించాలని ఈ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల విద్య ఉద్యోగాలు రాజకీయంగా బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు చట్టసభలలో 50% రాజకీయ రిజర్వేషన్ వచ్చినప్పుడు మాత్రమే బీసీలకు నిజమైన స్వతంత్రం వచ్చినట్లని అప్పుడు మాత్రమే బీసీలలో ఉన్న అన్ని కులాలకు రాజ్యాధికారం సమానంగా దక్కుతుందని తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓబీసీ డిమాండ్ల పట్ల సానుకూలత ప్రకటించే కేంద్ర ప్రభుత్వానికి ఓబీసీల డిమాండ్ల ఆవశ్యకతను తెలియజేయాలని పార్లమెంట్లో బీసీ బిల్లులకు సహక రించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీన విజయవాడలో జరగనున్న బీసీ కుల సంఘాల సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ నేషనల్ కన్వీనర్ ,భరత్ కుమార్ నేషనల్ యూత్ ప్రెసిడెంట్, సి రాజేందర్, వేముల రామకృష్ణ, నీలం వెంకటేష్, భాస్కర్ ప్రజాపతి పలువురు బీసీ సంఘాలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా ప్రతీతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 23 న ప్రారంభం కానున్న జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలపై ఆయన ఆదివారం రోజున హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకీడు మండలం జానపహాడ్ లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా ,మిర్యాలగూడ శాసనసభ్యులు బి. లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ నందలాల్ తేజ పవార్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో దర్గాలపై పెరుగుతున్న దాడులు హేయమైనవిగా ఆయన అన్నారు. అజ్మీర్ దర్గా వంటి ప్రార్థనా స్థలాలను వివాదాస్పదం చేసేందుకు ఆర్ఎస్ఎస్ చేస్తున్న యత్నాలను ఆయన ఖండించారు. సూఫీ సంతుల పరస్పర సాంప్రదాయాలను పాటించే తెలంగాణ వైఖరిని కొనియాడారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన జై బావు, జై భీమ్, జై సొంవిధాన్ ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలు తెలంగాణ పాలనకు మార్గనిర్దేశం చేస్తున్నాయని చెప్పారు. మహాత్మా గాంధీ యొక్క లౌకిక దృష్టి మరియు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మతం, కులం లేదా ప్రాంతానికి అతీతంగా ప్రతి వ్యక్తి హక్కులను పరిరక్షిస్తున్నాయి అని వ్యాఖ్యానించారు. జన పహాడ్ సైదులు దర్గాకు తన వ్యక్తిగత అనుబంధాన్ని ఉద్ఘాటిస్తూ, ఈ దర్గాను అన్ని మతాల ప్రజలు ఆరాధిస్తారని అన్నారు. దర్గా అభివృద్ధి నిప్రస్తావిస్తూ, అవిభజిత ఆంధ్రప్రదేశ్లో మంత్రిగా విధులు నిర్వహించినప్పుడు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ. 60 లక్షలు కేటాయించినట్లు ఆయన గుర్తు చేశారు.



# అగ్రకుల అధికారంతోనే బీసీలు వెనుకబాటు

● ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌తో బీసీలకు అన్యాయం ● ఖిలషాపూర్ నుంచి వరంగల్ వరకు సైకిల్ యాత్ర ప్రారంభించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ● స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ల కోసం ● బీసీ ఆజాది, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో హలో బిసి చలో వరంగల్ ఫిబ్రవరి 2న భారీ బహిరంగ సభ ● పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చిన తీన్మార్ మల్లన్న

● బీసీ లందరూ ఏకం కావలసిన సమయం ఆసన్నమైంది : బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు

● ప్రభుత్వం మొద్దు నిద్ర లేపేందుకే సైకిల్ యాత్ర : బత్తుల సిద్దేశ్వర పటేల్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని దానికి కారణం అగ్రకులాల ఆధిపత్యమే కారణమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ ఆజాది బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఖిలాసాపూర్ నుంచి వరంగల్ వరకు సైకిల్ యాత్రను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతున్నారు. ఉద్యోగాల విషయంలో చేపట్టి బీసీలు వెనుకకు నెట్టి వేయబడుతున్నారు ఏది ఏమైనా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అనేది రద్దు చేయాల్సిందే అప్ టు టెన్ పర్సంటేజ్ ఉన్న రిజర్వేషన్ను జనాభా ప్రాతిపదిన వాళ్లకు పేద అప్పర్ క్యాస్ట్ పిల్లలకు కల్పించాలి. కానీ ఈ డబ్బే చేయబట్టి బీసీలు ముఖ్యంగా బీసీ అభ్యర్థులు ఉద్యోగాలలోకి రాలేకపోతున్నారని, ఓ సి అభ్యర్థికి 50 మార్కులు వచ్చినా కూడా ఈడబ్ల్యూఎస్ ద్వారా ఉద్యోగం పొందుతున్నారు అదే బీసీ అభ్యర్థికి 80 మార్కులు వచ్చిన కూడా గవర్నమెంట్ ఉద్యోగాలు రాలేకపోతున్నారు దీని అంతటికి కారణం చేసిన ఈ డబ్ల్యూ ఎస్ ఇది కేంద్రం ప్రభుత్వం నుంచి మోడీ తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ దాన్ని వెనువెంటనే అమలు చేసింది తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఈడబ్ల్యూఎస్ లో బొంద పెట్టే వరకు తీన్మార్ మల్లన్న నిద్రపోడు అని కరాకండిగా చెబుతున్న. ఎస్సీ ఎస్టీ తరహా అట్రాసిటీ కేసులు కూడా అట్రాసిటీ చట్టం కూడా బీసీల కోసం తేవాల్సిన అవసరం ఉంటది ఎంతో మంది అట్టడుగునా బీసీలు చిన్నచిన్న కులాలలో ఉండి ఎన్నో అవమానాలకు గురవుతున్నారు వంశ రాజులు కావచ్చు గంగిరెద్దుల వాళ్ళు కావచ్చు చాలా ఘోరమైన పరిస్థితిలో ఎదుర్కొంటున్నారు ఎంబీసీ లో ఉన్న కులాల కోసమైనా బీసీ అట్రాసిటీ చట్టం తేవాల్సిన అవసరం ఉంది. బీసీ విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిగా చెల్లించాలి గత మూడు సంవత్సరాలుగా ప్రైవేటు కళాశాలలో చదువుతున్న చదువుకున్న బీసీ విద్యార్థిని విద్యార్థులకు ఇప్పటికీ ఫీజు రీయంబర్స్మెంట్ రాలేదు కొందరు పిల్లలు కాలేజీ అయిపోయిన సంవత్సరం కావస్తున్నా కూడా సర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి వెంటనే బీసీల కోసం ఫీజు రియంబర్స్మెంట్ కేటాయింవులు పూర్తిస్థాయిలో జరపాలని డిమాండ్ చేస్తున్న. బీసీలలో అనేక చైతవృత్తులు ఉన్నాయి.

సబండ వర్గాల చేతిలోనే చేతివృత్తులు ముందుకు వెళ్తా ఉన్నాయి కానీ చేతివృత్తులకు ఎటువంటి ప్రోత్సాహాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కుమ్మరులు కుండలు చేస్తామన్నా కూడా ప్రోత్సాహం లేదు అదే కుండల మీద బ్రతుకుతున్న మా కుమారుల బ్రతుకులు చాలా ఘోరంగా ఉన్నాయి ప్రతిబిసి కులంలో ఉన్న చేతివృత్తులను ప్రోత్సహించి వాళ్లను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది అని అన్నారు. బీసీలలో గుంట భూమిలేని బీసీలు అనేకమంది ఉన్నారు ఎస్సీ ఎస్టీ తరహా అప్పుడు భూములు పంచారు. భూములు లేని వాళ్లకు అదేవిధంగా బీసీ లో ఉన్న పేద బిడ్డలకు ప్రభుత్వ భూములు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేశారు.

ఇక బిసి రాజకీయ యుద్ధభేరి పోస్టర్ రిలీజ్ చేశారు. హలో వేసి చలో వరంగల్ ఫిబ్రవరి 2న ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో భారీ బహిరంగ సభ ఉండబోతుంది అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది బీసీ జేఏసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీసీ అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ బీసీలకు జరిగిన అన్యాయం పై 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని అన్నారు. బీసీ లదరూ ఏకమై రాజ్యాధికారాన్ని సాధించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వట్టే జానయ్య యాదవ్, అర్జున్, బత్తుల సిద్దేశ్వర్, చాపర్తి కుమార్, పర్వత సతీష్ కుమార్, అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి హిందూ బీసీ మహాసభ ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భక్తుల రామ్ నర్సయ్య కోశాధికారి చింతల గారి వెంకటస్వామి మీడియా ఇంచార్జ్ పంతుల మల్లయ్య పటేల్ చాపర్తి కుమార్ గాడిగే పర్వతం వెంకటేశ్వర్లు, మాడబోయిన కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐపిఓసి కాన్ఫరెన్స్‌కు స్పీకర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జనవరి 20, 21 తేదీలలో జరిగే 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ పాల్గొనడానికి ఆదివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు. అదేవిధంగా ఏఐపిఓసి కాన్ఫరెన్స్ కు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు లు సైతం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరి వెళ్లారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దుర్భరం

● పథకాలు అమలులో వెనక్కి తగ్గం

● ప్రభుత్వ పథకాలపై దుష్ప్రచారం ● గతంలో ఉన్న ఏ పథకాలు ఎత్తివేయం ● మంత్రి జూపల్లి కృష్ణారావు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రైతు భరోసా, రేషన్ కార్డులపై ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల లక్ష్యాన్ని నీరు కార్చొద్దు అన్నారు. అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందాలి అని ఆయన తెలిపారు. ఇక, రైతు భరోసాపై దుష్ప్రచారం చేశారు, గతంలో ఉన్న ఏ పథకాలు ఎత్తి వేయడం లేదు.. కొత్త పథకాలు అమలు చేస్తున్నామని జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఇక, లబ్దిదారుల ఎంపిక జాగ్రత్తగా చేయాలి.. తప్పులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన మంత్రి జూపల్లి తెలిపారు. సాగు యోగ్యం ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా ఇస్తాం.. అర్హులైన వారికి ఆత్మీయ భరోసా రెండు విడతల్లో ఇస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పని చేశా.. నా నియోజకవర్గంలో కూడా 1400 ఇళ్లు మంజూరు చేశారు.. ఇళ్ళ నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు.. రాష్ట్రంలో పరిమితంగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించింది అని జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# ఇళ్లను కూల్చడం ఆపకపోతే ఖబడ్దార్

## ఎంపీ ఈటల స్ట్రాంగ్ వార్నింగ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: గత పాలకులు 1998 సంవత్సరంలో అరుంధతినగర్లో కుటుంబ నియంత్రన చేసుకున్న వారికి అప్పటి ప్రభుత్వం పట్టాలను ఇస్తే వాటిని కూల్చడం ఏమిటని మల్కాజిగిరి ఎంపీ ఈట ల రాజేందర్ రెవెన్యూ అధికారుల తీరుపై మండి పడ్డారు. జవహర్నగర్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతినగర్లో పర్యటించారు. ఇటీవల రెవెన్యూ అధికారులు అరుంధతినగర్లో కూలగొట్టిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచే కూల గొట్టడమే అజేండాగా పెట్టుకుందని అరోపించారు. జవహర్నగర్లో పేదకుటుంబాలే నివాసం ఉంటున్నాయని ఇక్కడ కూల్చిన రేకుల షెడ్లకు రూ.50 వేలు, స్లాబ్లకు రూ,2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెద్దవాళ్లు కోట్లాది విలువైన భూములను కొల్లగొడుతుంటే పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం జవహర్నగర్లోని పేదలపై మాత్రం తమ ప్రతాపాన్ని చూపుతున్నారని విమర్శించారు. రెవెన్యూ అధికారులపై మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికైనా పేదల జోలికి రాకుండా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షులు విక్రంరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్యాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్యాదవ్, కార్పొరేటర్ పానుగంటి బాబు, నాయకులు రంగుల శంకర్, జవహర్నగర్ పార్టీ అధ్యక్షులు కమల్, సంతోష్, సందీప్, యాదగిరి, అరుంధతి వాసులు పాల్గొన్నారు.

## సాగు చేసే రైతులకు మాత్రమే

# రైతు భరోసా

● రైతుల సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటాం

● ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రైతు భరోసా, రేషన్ కార్డులపై ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కొత్త పథకాలు ప్రారంభించినప్పుడు కొన్ని ఇబ్బందులు వస్తాయని అన్నారు. ఎమ్మెల్సీ కవిత, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఇచ్చిన సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాం.. గత ప్రభుత్వంలో రైతు బంధు దుర్వినియోగం అయ్యింది అని ఆయన ఆరోపించారు. మా సర్కార్ హయంలో కేవలం సాగు చేసే రైతులకు మాత్రమే మేము రైతు భరోసా ఇస్తామన్నారు.అయితే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా ఉండదు అని మాజీ మంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. రైతుల సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటాం.. కామారెడ్డిలో 8 విలీన గ్రామాల రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో లబ్ధి చేకూర్చుతాం.. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ఇక, గ్రామ సభలు పెట్టీ లబ్దిదారులను ఎంపిక చేస్తామని చెప్పుకొచ్చారు. అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



ఏపీ బ్యూరో ప్రతినిధి: విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ దర్శించుకున్నారు. బండి సంజయ్ ఆలయానికి విచ్చేస్తున్న సందర్భంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించిన ఆలయ అధికారులు అనంతరం ఆలయ వేదపండితులుచే వీరికి వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేసిన ఆలయ ఆలయ అధికారులు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 20 జనవరి 2025
suryaeditpage@gmail.com

## ఆశయం



చిగురించిన ఆశ
ఆశయమై నిలువాలి
ఆశయ సాధనలో
సాహసంతో సాగిపోవాలి!
అవాంతరాలు
అవి అర్థాంతరాలే
చేరే మరో అంతరానికి
నిచ్చెన మెట్లు అవ్వాలి!
నిబద్ధత నీ గెలుపుకు
కొలబద్ద అవుతుంది
నీ పట్టువదలని తత్వం
విజయానికి పట్టం కడుతుంది!
నిన్ను నీవు నమ్ముకో
నిన్ను నమ్ముకున్న వారిని
నీకు తోడుగా నిలుపుకో
నిజం! నీ ముంగిట విజయం!!

**జగ్గయ్య.జి**
**9849525802**

## ఇది లోకమేనా?



ఇది కవిత కాదు
ఇది కథ కాదు
ఇది నా భాధ
ఇది నా వ్యధ
మనసులో అగ్నిపర్వతాలు
కళ్లలో కన్నీటి సుడిగుండాలు
ఒకసారి నిశ్శహాయత నన్ను
మరణింపజేసింది
ఇంకోసారి నైరాశ్యం నన్ను
మరణింపజేసింది
మరణం పైన నాకు కోపం లేదు
జీవితం నన్ను మృత్యువులోకి నెట్టివేసింది
నుదిటివ్రాత మారదు
ఋతువుల గమనం మారదు
నా దురదృష్టం మారదు
నా దారిద్ర్యం మారదు
ఏ కారణం చెప్పగలను
ఏ పేరని చెప్పగలను
ప్రతి ఒక్కటి నన్ను మరణింపచేసింది
దయలేని లోకం
జాలిలేని ప్రపంచం
ఇదే లోకమంటే
ఇది ఎటువంటి లోకం
ఇక్కడ నివాసం ఉంటుంది మనవజాతైతే
మానవత్వానికి చిరునామా ఏది
స్నేహితులకు లోటులేదు
శత్రువులకు లోటులేదు
ఒకసారి శత్రువులు దోచుకున్నారు
ఇంకోసారి స్నేహితులు మరణింపజేసారు

**అరుణ డేనియల్**
**9000606889**

## అనురాగాల దుప్పటి



సంక్రాంతి పండుగ వచ్చేసింది
సంబరాల సందళ్ళు తెచ్చేసింది
ఇళ్ళు , లోగిళ్ళు కళకళలాడగా
ఊరంతా ఉత్సాహాన్ని నింపేసింది
గజిబిజి బతుకులకు బ్రేకునిచ్చి
పురుడు పోసిన పల్లెటూల్లకు
సలాం కొట్టి
అమ్మా నాన్నల
బంధు మిత్రుల చెంత చేరారు
మాటల మిఠాయి పొట్లాలను విప్పుకొని
అనురాగపు దుప్పట్లను కప్పుకున్నారు
నింగిలోని చుక్కలను నేలకు దించి
మగువల మునివేళ్ళతోటి వాకిల్లలో
ఇంద్రధనస్సులు పరుచుకున్నాయి
హరిదాసు కీర్తనలు ,
బసవన్న విన్యాసాలు
భోగిమంటల వెచ్చదనాలు ,
బావామరదల్ల
సరదాల సంబరాలు
నాట్యమాడుతున్నాయి
కోళ్ల పంధాలు ,
ఎడ్ల పందాల పోటీలతో
పైసలు పరుగులు పెడుతున్నాయి
రంగురంగుల పతంగులతోటి ఋడతల
కేరింతలతో కన్న పేగులు
పులకరిస్తున్నాయి
సకినాలు సకల పిండి వంటల తోటి
సంకోచించిన దవడలు వ్యాకోచిస్తున్నాయి
రైతన్నల సిరులు ఇండ్లల్లకు చేరి
సంతోషాల చిరుజల్లులు కురిపిస్తున్నాయి
సంక్రాంతి సకల జనుల జీవితాల్లో
కాంతిని నింపాలి
తెలుగు ప్రజల సంబరాలు
అంబరాన్ని అంటాలి

**తాటిపాముల రమేశ్**
**7981566031**

# సాక్షాత్ భగవత్ స్వరూపుడైన ఋషభుడు



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**


**కంll చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝురి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

### శ్రీ మహాభాగవత కథ-19

రాకుమారుడైన ప్రియవ్రతుడు నారద మహర్షికి ప్రియశిష్యుడు. ఒకసారి అపూర్వమైన సత్రయాగం చెయ్యాలనే ఉద్దేశంతో దీక్షవహించాడు. తండ్రి స్వాయంభవ మనువు రాజ్యపాలన చెయ్యమని కొడుకును ఆజ్ఞాపించాడు. కాని దానివల్ల రాగద్వేషాలు పెరిగి భగవత్ జ్ఞానం పోతుందనే భయంతో ప్రియవ్రతుడు ఒప్పుకోలేదు. ఈ సంగతి బ్రహ్మదేవుడికి తెలిసింది. ఆయనకు రాజ్యపాలన మీద మనస్సు పుట్టించాలని నిర్ణయించుకుని, బయల్దేరి, గంధమాదన పర్వత లోయల్లో వున్న ప్రియవ్రతుడు, నారదుడు, స్వాయంభవ మనువుల దగ్గరికి వచ్చాడు. వచ్చి, ప్రియవ్రతుడితో, విష్ణుమూర్తి మాటలుగా, ఆయన శాసనంగా కొన్ని విషయాలు చెప్పాడు. "మనమంతా సర్వేశ్వరుడు నడిపించినట్లు నడుస్తున్నాం. శరీరాన్ని ధరించడం, ప్రారబ్దాన్ని అనుభవించడం, ఎవరూ తప్పించుకోలేరు. ఇంద్రియ నిగ్రహం లేకుండా అడవికి పోయినా సంసార బంధం వున్నట్లే. ఇంద్రియ నిగ్రహం కలిగి, ఆత్మస్వరూపం తెలిసి, బ్రహ్మనిష్ట కలిగినవారికి గృహస్తు అయినా మోక్షం లభిస్తుంది. నువ్వు కూడా భగవంతుడు నీకు కలిగించిన భోగాలను అనుభవించు. వీటి పట్ల సంగం లేకుండా ప్రవర్తిస్తూ ముక్తిని పొందు" అన్నాడు బ్రహ్మదేవుడు. ప్రియవ్రతుడు బ్రహ్మ సలహాను గౌరవంతో అంగీకరించాడు. ఇలా చెప్పి బ్రహ్మ వెల్లిపోయాడు.

స్వాయంభవ మనువు తన కొడుకు ప్రియవ్రతుడికి పట్టాభిషేకం చేసి అరణ్యానికి వెళ్లాడు. బ్రహ్మ చెప్పిన ప్రకారం ప్రియవ్రతుడు రాజ్యపాలన చేస్తున్నాడు. విశ్వకర్మ ప్రజాపతి కుమార్తె బర్హిష్మతిని వివాహం చేసుకున్నాడు. ఆమె వల్ల పదిమంది కొడుకులను, ఒక కూతురును పొందాడు. కొడుకుల పేర్లు: అగ్నీధ్రుడు, ఇధ్మజిహ్వుడు, యజ్ఞబాహువు, మహా వీరుడు, హిరణ్యరేతుడు, ఘృతపృష్ణుడు, సవనుడు, మేధాతిథి, వీతిహోత్రుడు, కవి. కూతురు పేరు ఊర్జస్వతి. కొడుకుల్లో కవి, మహావీర, సవనులు బాల్యం నుండే పరమహంసలయ్యారు. మనస్సులో భగవసాక్షాత్కారం పొందారు. ప్రియవ్రతుడికి ఇంకో భార్యవల్ల ఉత్తముడు, తామసుడు, రైవతుడు అనే ముగ్గురు కొడుకులను కన్నాడు. వారు చాలా గొప్పవారై, మన్వంతరాలకు అధిపతులయ్యారు. ఈ ముగ్గురూ పరమహంసలైన కవి, మహావీర, సవనుల స్థానాన్ని పొందారు. ఇలా ప్రియవ్రతుడు పదకొండు కోట్ల సంవత్సరాలు రాజ్యాన్ని పాలించాడు.

ఇలా రాజ్యాన్ని చక్కగా పాలిస్తున్నప్పుడు, ఒకనాడు ఒక అతిమానుషమైన పని చేశాడు. సూర్యుడు మేరుపర్వతానికి ఒకవైపున చీకటి కలిపించే సందర్భంలో, ఆ చీకటిని పోగొట్టడానికి, సూర్యుడి రథంతో సమానమైన వేగం, తేజస్సు కలిగిన రథాన్ని ఎక్కి, రాత్రులను పగలుగా చేస్తానని ఏడురోజులపాటు రెండో సూర్యుడిలాగా రథాన్ని పోనిచ్చాడు. రథ చక్రం తాకిడికి భూమ్మీద గోతులు ఏర్పడ్డాయి. అవే సప్త సముద్రాలయ్యాయి. ఆ సముద్రాల మధ్య భాగం ఏడు దీపాలయ్యాయి. మేరుపర్వతం చుట్టూ ప్రియవ్రతుడు తన రథంతో ఏడుసార్లు ప్రదక్షిణం చేశాడు కాబట్టి సముద్రాలు, ద్వీపాలు సప్త సంఖ్యలో వచ్చాయి.



**ఆ సప్త ద్వీపాలు:** జంబూ ద్వీపం, ప్లక్ష ద్వీపం, శాల్మలి ద్వీపం, కుశ ద్వీపం, క్రౌంచ ద్వీపం, శాక ద్వీపం, పుష్కర ద్వీపం. వీటిలో జంబూ ద్వీపం లక్ష యోజనాల పరిమితి కలది. అక్కడి నుండి ఒక్కొక్క ద్వీపం ముందుదాని కంటే తరువాతది రెండు రెట్లు పెద్దగా ఉంటుంది. ఇక సప్త సముద్రాలు ఇవి: లవణ సముద్రం, ఇక్షు సముద్రం, సురా సముద్రం, ఘృత (నేతి) సముద్రం, పాల సముద్రం, దధి (పెరుగు) సముద్రం, జల సముద్రం. సముద్రాలు ద్వీపాలకు అగడ్తల లాగా ఉన్నాయి. సముద్రాలు, ద్వీపాలు ఒకదానితో ఇంకొకటి కలిసి పోకుండా, సరిహద్దులు పెట్టినట్లు వరుస తప్పకుండా ఏర్పడడం చూసి, సకల జీవులూ విస్తుపోయాయి.

ప్రియవ్రతుడు తన ఏడుగురు కుమారులైన అగ్నీధ్రుడు, ఇధ్మజిహ్వుడు, యజ్ఞబాహువు, హిరణ్యరేతుడు, ఘృతపృష్ణుడు, మేధాతిథి, వీతిహోత్రులను ద్వీపాలకు పరిపాలకులుగా నియమించాడు. కుమార్తె ఊర్జస్వతిని శుక్రాచార్యుడికిచ్చి పెళ్లి చేశాడు. వారి కూతురే దేవయాని. క్రమేపీ ప్రియవ్రతుడికి సంసారం మీద విరక్తి కలిగింది. విరాగయ్యాడు. కొడుకులకు రాజ్యాన్ని ఇచ్చాడు. భార్యను విడనాడాడు. సూర్యుడికి రెండవ సూర్యుడిలాగా వెలుగొందిన ప్రియవ్రతుడు చివరకు, శ్రీహరిని ధ్యానించడానికి గంధమాదన పర్వతానికి వెళ్లాడు.

ఆ తరువాత అగ్నీధ్రుడు జంబూద్వీపాన్ని పరిపాలించి ప్రఖ్యాతికెక్కాడు. సంతానం కోసం బ్రహ్మదేవుడిని ప్రార్థించాడు. బ్రహ్మ సంతోషించి పూర్వచిత్తి అనే అప్సరసను అగ్నీధ్రుడి దగ్గరికి పంపాడు. ఆమెను చూసి అగ్నీధ్రుడు కామ పరవశుడయ్యాడు. తనతో కలిసి తపస్సు చెయ్యమనీ, సంసారం చెయ్యమనీ కోరాడామెను. పూర్వచిత్తి అంగీకరించింది. లక్ష సంవత్సరాలు అతడితో కలిసుండి స్వర్గభోగాలను అనుభవించింది. వారికి నాభి, కింపురుషుడు, హరివర్షుడు, ఇలావృతుడు, రమ్యకుడు, హిరణ్మయుడు, కురుడు, భద్రాశ్వుడు, కేతుమాలుడు అనే తొమ్మిదిమంది కొమారులు పుట్టారు. ఆ తరువాత పూర్వచిత్తి పిల్లల్ని, అగ్నీధ్రుడిని వదిలి బ్రహ్మలోకానికి వెళ్లిపోయింది. ఆమెనే తలపోస్తూ అగ్నీధ్రుడు కూడా పిల్లలకు రాజ్యాన్ని అప్పచెప్పి బ్రహ్మలోకానికి వెళ్లాడు. ఆయన తొమ్మిది మంది కొడుకులు మేరువు కుమార్తెలను వివాహం చేసుకున్నారు.

అగ్నీధ్రుడి కొడుకైన నాభి, తన భార్య మేరుదేవితో కలిసి వాసుదేవుడిని కొలిచాడు. ఆయన నాబీమేరుదేవులకు ప్రత్యక్షమయ్యాడు. వారాయనను పరిపరి విధాలుగా స్తుతించారు. ఆయన లాంటి కొడుకు కావాలని నాభి, అతడి పక్షాన ఋత్విక్కులు భగవంతుడికి కోరారు. నాభి భార్య మేరుదేవికి తాను జన్మిస్తానని చెప్పి అంతర్థానమయ్యాడు. అన్నట్లే, మేరుదేవి గర్భంలో ప్రవేశించాడు నాభిమీద దయతో. ఋషభుడు అనే పేరుతో ఆమె ద్వారా అవతరించాడు శ్రీమన్నారాయణుడు. చాలా గొప్పవాడయ్యాడు. ఇంద్రుడు ఋషభుడి మహిమలను విని అసూయతో ఆయన రాజ్యంలో తీవ్రమైన అనావృష్టిని కల్పించాడు. ఇది తెలుసుకున్న ఋషభుడు తన మాయతో రాజ్యం అంతటా సమృద్ధిగా వర్షం కురిపించాడు. నాభి కొన్నాళ్లకు కొడుకుకు రాజ్యాన్ని పూర్తిగా అప్పగించి బదరికాశ్రమానికి వెళ్లి, శ్రీహరిలో లీనమయ్యాడు. ముక్తిపొందాడు నాభి.

ఋషభుడు జయంతి అనే కన్యను వివాహమాడాడు. ఆమెవల్ల భరతుడు మొదలైన వందమంది కొడుకులను పొందాడు. ఎన్నో పురాలు, ఆశ్రమాలు, కొండలు, చెట్లు మొదలైన వాటితో నిండిన ఈ వర్షానికి అతడి (భరతుడి) పేరుమీదే 'భారత వర్షం' అనే పేరొచ్చింది. ఆ మహాభారత వర్షంలో ఋషభుడు తన కొడుకులలో తొమ్మిదిమందిని భూభాగాలకు వారి-వారి పేర్లతో ప్రధానులుగా చేశాడు. మరో తొమ్మిది మంది భాగవత ధర్మాన్ని లోకంలో ప్రచారం చేయడానికి భాగవత ధర్మనిష్ఠులయ్యారు. మిగిలిన 81 మంది తండ్రి ఆజ్ఞానుసారం యజ్ఞాలు చేస్తూ బ్రాహ్మణోత్తములయ్యారు.

కొడుకులకు సమస్త రాజ్యాన్ని ఇచ్చివేసి ఋషభుడు బ్రహ్మావర్త దేశానికి వచ్చాడు. ఒకనాడు కొడుకులను దగ్గరికి తీసుకుని, వారితో, కోరికలమీద బుద్ధి పెట్టవద్దనీ, వృద్ధులను, దీనులను ఆదుకోవాలనీ, పాపాలకు మూలమైన కామాన్ని కోరవద్దనీ, మోక్షసాధనకు కావాల్సిన ఉపాయాలను అన్వేషించమనీ, సమస్త జీవులపట్ల సానుభూతి చూపాలనీ, భగవంతుడి కథలను వినాలనీ, ఆధ్యాత్మయోగం కలిగి ఉండాలనీ, భగవద్ విషయాలనే మాట్లాడాలనీ, సాత్త్విక స్థితిలో వుండాలనీ, వీటన్నిటి ద్వారా లింగ శరీరాన్ని జయించి నిత్య శాశ్వత సుఖాన్ని పొందాలనీ బోధించాడు. అందరిలోకి పెద్దవాడైన భరతుడిని తండ్రిలాగా చూడమని చెప్పాడు.

ఇంకాఇలా అన్నాడు: విష్ణువు బ్రహ్మజ్ఞాన సంపన్నులైన బ్రాహ్మణులను ఆదరిస్తాడనీ, అందువల్ల మానవుడికి బ్రాహ్మణుడు దైవమనీ, బ్రాహ్మణుడితో సమానమైన దైవం లేదనీ, అగ్నిలో హోమం చేయడం కంటే బ్రాహ్మణులకు సమర్పించిన దానినే భగవంతుడు సంతోషంగా తీసుకుంటాడనీ అన్నాడు. బ్రాహ్మణులలో తాత్త్విక చింతన, మనోనిగ్రహం, బాహ్యేంద్రియ నిగ్రహం, సత్యసంధత, తపస్సు, ఓరిమి వుంటాయనీ, ఇవన్నీ వున్న బ్రాహ్మణుడు తనకు సద్గురువనీ, అలాంటి బ్రాహ్మణుల శరీరంలో అందుబాటులో వుంటాననీ, బ్రాహ్మణులను భక్తితో పూజించడమే భగవంతుడిని ఆరాధించడం అనీ అన్నాడు సాక్షాత్ భగవత్ స్వరూపుడైన ఋషభుడు. బ్రాహ్మణ జాతిని పూజించేవాడు ఈ భూమ్మీద మోక్షమార్గాన్ని తెలుసుకుంటాడని, ఇది సత్యమని స్పష్టం చేశాడు.

ఆ తరువాత ఋషభుడు లింగశరీరం నుండి విముక్తుడై, మనస్సులో దేహాభిమానాన్ని విసర్జించాడు. ఇలా వుండగా ఆయనున్న అడవిలో దావాగ్ని రగిలి, అడవి తగులబడి, అందులో ఋషభుడి శరీరం కూడా దగ్ధమైంది. ఋషభుడు సకల వేదాలకు, లోకాలకు, దేవతలకు, బ్రాహ్మణులకు, గోవులకు పరమగురుడు. సాక్షాత్తు భగవానుడు. అలాంటి ఋషభదేవుడి చరిత్రే హరిభక్తికి తాత్పర్యం. సాక్షాత్తు విష్ణువైన ఋషభుడు తన శరీరాన్ని వదిలి లయమయ్యాడు. అలా ముగిసింది ఋషభదేవుడి అవతారం.


**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# వంద సంవత్సరాల తెలుగు సాహిత్య సంకలనం కవన గర్భరాలు

కవన గర్భరాలు వంద సంవత్సరాల సాహిత్య సంపద నందు ఒదిగిన పేర్వేల పద్మ కుమారి గారి 'తుది వాంగ్మూలం' కవితకు నా చిరు స్పందన. 'తుది వాంగ్మూలం' కవితకు సాహిత్యాభిషేకం...తెలుగు సాహిత్యం అక్షరాలతో నిర్మించబడిన అద్భుతమైన ప్రపంచం. ఎందరో మహాకవులు/కవయిత్రులు తమ కలలు , భావాలు అక్షరాలతో వ్యక్తపరచడం ద్వారా అమరత్వం పొందారు అనేది సత్యం. అమరత్వం పొందిన కవుల కవితలు ఒక చోట చేర్చి, మనకు అందించే ప్రయత్నం చేసినందుకు 'కవన గర్భరాలు' పుస్తక సంపాదకులుగా వ్యవహరించిన శ్రీ చేపూరు సుబ్బారావుగారు, శ్రీ వి.కే. ప్రేమ్ చంద్ గారు అభినందనీయులు. వంద సంవత్సరాల తెలుగు సాహిత్య చరిత్రలోని అత్యుత్తమమైన రచనలు ఒకే సంకలనంలో పొందుపర్చడం అనేది సామాన్యమైన విషయం కాదు.

మహాకవులు శ్రీశ్రీ, రవీంద్రనాథ్ ఠాగూర్, అడవి బాపిరాజు, విశ్వనాథ సత్యనారాయణ, ఘంటసాల వెంకటేశ్వరరావు, ఓల్గా, ఆరుద్ర, తనికెళ్ళ భరణి, అద్దేపల్లి రామ్మోహనరావు, కాళోజీ, గురుజాడ అప్పారావు, గుంటూరు శేషేంద్ర శర్మ, దేవులపల్లి కృష్ణశాస్త్రి, శిఖామణి, నగ్నముని మొదలగువారు తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధిగాంచిన కవులు. యువకవుల సాహిత్యం కూడా నేడు కొత్తపుంతలు తొక్కుతోంది. అందుకే యువ కవుల కవితలకు కూడా ఈ పుస్తకంలో ప్రాధాన్యత ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం. తెలుగు భాషకు ఒక అద్భుతమైన బహుమతిగా నిలిచిన ఈ కవితా సంకలనంలో స్థానం పొందిన కవులందరికీ హృదయ పూర్వక అభినందనలు.

వర్ధమాన కవయిత్రి పేర్వేల పద్మ కుమారి వంటి ప్రతిభావంతులకు ఈ గుర్తింపు లభించడం హర్షించదగిన విషయం. అద్భుతమైన పదప్రయోగాలతో విలక్షణమైన రచనా శైలితో కవిత్వం రాస్తారు పద్మ కుమారి పేర్వేల గారు. కొత్తకొత్త పదాలను సృష్టిస్తూ, తెలుగుకవిత్వానికి వన్నె తీసుకువచ్చే ప్రయత్నంలో నిత్యం శ్రమిస్తుంటారు. సమాజంలోని అనేక సమస్యలను, స్త్రీల మౌన పోరాటాన్ని, స్వల్ప స్వేచ్ఛ కోసం పోరాడే హృదయాల స్పందనలను కవిత్వానికి అంశంగా తీసుకుంటుంటారు. తన కవిత 'తుది వాంగ్మూలం' ఆచార్య ఆత్రేయగారి"స్వాతంత్ర దేశంలో చావు కూడా పెళ్ళిలాంటిదే బ్రదర్.... 'అనే భావాలకు అనుగుణంగా ఉంది. వంద సంవత్సరాలు తెలుగు సాహిత్యంలో ఈ కవితకు ప్రత్యేక స్థానం లభిస్తుంది. ఇదే కదా అక్షరం కల్పించిన గౌరవం. కవితా సంకలనంలో వీరి కవిత్వం చదివి చూడండి. తెలియకుండానే చెమ్మగిల్లిన కన్నులను తడుముకుంటారు. జీవితపు ముగింపులో కొన్ని వాస్తవాలను, అవాస్తవాలను ఆత్మతో చూసే క్షణాలు అక్షర రూపంలో ఈ కవిత్వం వినిపిస్తుంది (కనిపిస్తుంది).




**శీర్షిక. తుది వాంగ్మూలం....**
**వార్ధక్యపు వన్నెలు వెలిసిపోతున్నాయి**
**రోజూ స్నానానికి నీళ్ళు అడిగితే తిట్టేవాళ్ళు**
**స్వయంగా నీళ్ళు తెచ్చి పోస్తున్నారు**
**అయ్యో.... మళ్ళీ చన్నీళ్ళే**
**అయినా చలి లేకుండేమిటో**
**అదుగో ...కొత్త చీర...ఎంత బాగుందో**
**మా తమ్ముడే తెచ్చినట్లున్నాడు**
**ఏంటో..... ఈ అలంకారాలు కొత్తగా ఉన్నాయి**
**అపురూపంగా ఎత్తి పడుకోబెడుతున్నారు**
**బక్క శరీరమేగా కొర్కెలుడిగాక...**
**అయినా**
**నలుగురు ఎత్తుకుంటున్నారెందుకో**
**పూలతో అభిషేకం చేస్తున్నారు**
**తిట్టిన వాళ్ళు ఎందుకో కన్నీరెట్టుకుంటున్నారు**
**పదే పదే నన్ను తలుచుకుని**
**ఏదేమైనా ఈ స్థితి బాగుంది**
**జీవముండగా పొందలేనివన్నీ నాకొస్తున్నాయి**
**నవ్వుకుంటున్న నా ఆత్మ**
**ఇక అటూ ఇటూ పరిభ్రమించడం మానేసింది**
**అయినా నాకిది బాగుంది...**


పేర్వేల పద్మ కుమారి గారి 'తుది వా%శీ%గ్మూలం ' అనే కవిత, జీవితం యొక్క అర్థాన్ని అన్వేషించే ప్రతి ఒక్కరికి ఒక దివ్యమైన దారి చూపుతుంది. ఈ కవిత మన మనస్సుల్లో ఎల్లప్పుడూ నిలిచే ఉంటుంది. 'వార్ధక్యపు వన్నెలు వెలిసిపోతున్నాయి' అనే పంక్తి, వృద్ధాప్యాన్ని ఒక అందమైన సూర్యాస్తమయానికి పోలిస్తూ, కవయిత్రి తన రచనా శైలిని ప్రదర్శిస్తుంది. జీవితాన్ని ఓడి గెలిచిందో లేక... గెలిచి ఓడిందో కానీ, మరణం కంబళించిన చివరి క్షణాల్లో ఆమె మనస్సులో శాంతి, ఆనందం నిండి ఉన్నాయి. జీవితం యొక్క అన్ని కష్టాలను అధిగమించి, సుఖనిద్రలోకి జారుకుంటున్నట్లు అనిపిస్తుంది. జీవితం అనే గ్రంథానికి ఆమె వ్రాసిన అద్భుత అధ్యాయం, ప్రశాంతంగా మూసుకుపోయిన కళ్ళు కవిత్వానికి అమరత్వం పొందినట్లు తెలుపుతున్నాయి.

"కొందరి మరణం జీవితం యొక్క అర్థాన్ని ప్రశ్నించేలా చేస్తుంది." ఈ వాక్యం చాలా ఆలోచనని కలిగిస్తుంది. జీవితంలోని అన్ని అనుభవాలకు ఒక తుది ముగింపు ఉంటుంది. కన్నీరు వెలిబుచ్చుకోవడం కేవలం భావోద్వేగాల ప్రకటన మాత్రమే కాదు, కొన్నిసార్లు ఇది ఒక నాటకీయ ప్రదర్శనగా మారిపోతుంది. సమాజంలోని స్థానాన్ని కాపాడు కోవడానికి, సానుభూతి పొందడానికి లేదా ఇతర లాభాల కోసం కొందరు కృత్రిమంగా భావోద్వేగాలను ప్రదర్శిస్తారు. ముఖ్యంగా కొందరి జీవితం అంతమయ్యే సమయంలో తమ ఉనికిని చాటుకోవడానికి ఈ విధంగా చేస్తారు. కొందరు తమను తాము నిరూపించుకోవడానికి లేదా ఇతరుల దృష్టిని ఆకర్షించడానికి కన్నీళ్లను ఆయుధాలుగా ఉపయోగిస్తుంటారు. ఇది ఒక రకమైన ప్రశంస, సహాయం లేదా గుర్తింపు కోసం చేసే ప్రయత్నం. బ్రతికుండగా పట్టించుకోని వారు కూడా మరణించిన వ్యక్తికి నివాళి ఇవ్వడం మరియు వారి ఆత్మకు శాంతి కలగాలని కోరడం అనేది ప్రతి మతంలోనూ ఉన్నదే. మరణం తర్వాత ఆత్మ శరీరాన్ని వదిలి పరమాత్మను చేరుకుంటుంది అనేది కొందరి నమ్మకం. అందుకే ఇక్కడే మృతుడి శరీరాన్ని స్నానం చేయించి, శుభ్రం చేసి, సాంప్రదాయ వస్త్రాలతో అలంకరిస్తారు. కవితలోని భావం పరిశీలిస్తూ కవితకు అర్థం శోధిస్తున్న నా భావం ఇలా... బాల్యంలో బంధువులు ఎత్తుకుని తిరిగే శరీరం ఇప్పుడు నిర్జీవంగా మారింది. నిత్యం తిట్లు తిట్టేవారు ఇప్పుడు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక వ్యక్తి వ్యక్తిత్వం మరణం తర్వాత చుట్టూ ఉన్న సమాజం గుర్తిస్తుందా అనే ప్రశ్న మనందరినీ ఆలోచింపజేస్తుంది. పుట్టింటి నుంచి వచ్చే ప్రతి వస్తువు అమూల్యమైనదే స్త్రీకి. "కొత్త చీర తమ్ముడు తెచ్చినదేమో" అనే వాక్యంలో పుట్టింటిపై ఉన్న అనుబంధాన్ని కవయిత్రి అద్భుతంగా వ్యక్తపరిచారు. మరణంతో పోరాడి తిరిగి బ్రతకాలని ఎవరైనా కోరుకోకుండా ఉంటారా?. అక్కడ కొందరు"కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నారు. అవి నిజమైన కన్నీళ్లు కావచ్చు లేదా నటన కావచ్చు. కానీ నా కోసం వారు చిందించే ప్రతి కన్నీటి కి నేను ఋణపడి ఉన్నట్లు నాకు అనిపిస్తుందేమో" ఆమెకు. జీవితంలో ఎదురైన కష్టాలు ఏమీ తనకు ఇప్పుడు గుర్తుకు రాకపోవచ్చు. తను జీవితంలో కోరుకున్న ప్రేమ, వాత్సల్యం ఇప్పుడు అందుకుంటున్నందుకు ఆమె మనసుకు కాస్త ఓదార్పు అంది ఉంటుంది. ఈ శవయాత్రలో. ఆమె జీవితం కాస్త తృప్తిపడింది అంటే అది జీవిత చరమాంకంలో జరిగే తుది ఘటంలోనే అనిపిస్తుంది. కవయిత్రి పరకాయ ప్రవేశం చేసి ఈ కవిత్వం రాసివుంటారు అనిపిస్తుంది. ఎన్నో వాస్తవాలను తనలో నింపుకున్న ఈ కవిత "కవన గర్భరాలు" కవితా సంకలనం నందు స్థానం కల్పించడం సంపాదకుల సముచిత నిర్ణయం అనిపిస్తుంది కవనగర్భ రాలు కవితా సంకలనం నందు తన కవితకు స్థానం దక్కడం అదృష్టంగా కవయిత్రి భావిస్తున్నారు అనుకుంటూ ,వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, నా మనోభావాలతో ఈ చిరు స్పందన.

**వ్యాసకర్త : రాము కోలా. .9849001201.**

# సమాజ రుగ్మతలపై అస్త్రం...శర్మ శతకం

'శర్మ పదమెప్పుడూ ధర్మ పథం మిత్రమా' అంటూ పద్య మకుటంలోనే కవి తన పేరుండేలా రాసి వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పద్యం అంటే ఇలానే ఉండాలనే వితండ వాదనలను పక్కన పెట్టి సరళమైన పదాలతో సామాజిక రుగ్మతలపై తనదైన శైలిలో అస్త్రాలను సంధిస్తూ ఏకంగా 108 పద్యాలతో శతకాన్ని రూపొందించారు సీనియర్ జర్నలిస్ట్ చెన్నాప్రగడ వీఎన్నెస్ శర్మ. నాలుగు దశాబ్దాల జర్నలిస్టు జీవితంలో తన అనుభవాలు, సంఘటనలు, వార్తల సారాన్నంతా తన నాలుగు పాదాల పద్యంలో ఒద్దిగ్గా పొందుపరిచి ఔరా అనిపించారు. తేటగీతి, కంద పద్యాల జోలికి వెళ్లకుండా సామాన్యుడికి అర్థమయ్యేలా సూటిగా, సుస్పష్టంగా మూడు పాదాల్లో చెప్పి చివరి పాదాన్ని మకుటంతో ముగింపు ఇవ్వడం చక్కగా ఉంది. ముఖ్యంగా సమాజంలో నిత్యం మనం ఎదుర్కొంటున్న అనేక అంశాలను ప్రస్తావిస్తూనే ఏం చేస్తే బాగుంటుందో సూచనలు ఇస్తూ తనలోని జర్నలిస్టు కోణాన్ని వెలికితీశారు. "పది మందికి మనం చేసే సేవ..అందరికీ కావాలి తోవ" అంటారు ఆయన. అవును సామాజిక సేవలతోనే జీవితం ధన్యం అనే నానుడి ఉంది. సేవలతో ఉన్న సంతృప్తి ఏం చేసినా రాదంటారు పెద్దలు. నేటి యువత కనీసం మాటసాయం కూడా చేసేందుకు ముందుకు రాని నేటి తరుణంలో పది మందిలో మంచిని పెంచుతూ..స్ఫూర్తి నింపేలా సేవాగుణం విశిష్టతను తన పద్యంలో వివరించారు శర్మ. కాంక్రీట్ జంగిల్స్‌లా మారిన నగరాల్లో పెరుగుతున్న వృద్ధాశ్రమాలపై ఆయన ఎంతో ఆవేదన చెందారు. వృద్ధులు పిల్లల వెలుగురేఖలని వారు "కన్నీరు దిగమింగి పన్నీరు పంచినారు...దిశ చూపి దశ మార్చి దిక్సూచి అయినారు" అంటూ పెద్దల పట్ల పిల్లలు చూపాల్సిన ప్రేమ, బాధ్యతలను నేటితరానికి గుర్తుచేశారు మరో పద్యంలో. పెళ్లిని వాయిదాలు వేస్తూ అనేక వంకలు పెడుతున్న అమ్మాయిల మనస్తత్వాలతో పెళ్లి కాని ప్రసాద్‌ల సంఖ్య పెరిగిపోతుందన్న ఆవేదనతో "అంతులేని ఆశలు అనంత కోరికలు...పెళ్లి బాజా మోగడానికి అనేకనేక వంకలు" నేటి సమాజంలో ఆడపిల్లల తీరును చక్కగా చమత్కరించారు. మరోవైపు సామాన్యుడి జీవన ప్రమాణాలపై కూడా స్పందించారు. "సంచిలోన రూకలు..జేబులో కూరలు... మంటలా ఎగిసిపడే వంట నూనె ధర లు" అంటూ సగటు జీవి అగచాట్లను కళ్లకు కట్టారు. సాంకేతిక పరిజ్ఞానం మనుషుల మధ్య దూరం పెంచుతుందంటూ సెల్ ఫోన్ వల్ల కలిగే ఇబ్బందులపై చురకలంటించారు. "చరవాణి పట్టని కరములు లేవు..వంచిన తలెత్తని మనిషివి నీవు" అంటూ వ్యంగాస్త్రాలు సంధించారు. ఓర్పు, సహనం విజయానికి మెట్లు అన్న సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సానుకూల దృక్పథంతోనే అది సాధ్యమంటారు రచయిత శర్మ. "వదిలేద్దాం ప్రతికూల దృక్పథం...ఎంచుకుందాం సానుకూల పథం.. ఆచితూచి అడుగేస్తే అంతా శుభం" అని యువతకు హితబోధ చేశారు. "ప్రతి ఓటమి విజయానికి నాంది..ఒక్కో మెట్టూ ఎక్కుతూ వేసుకో పునాది..అలుపెరగకు..గెలుపు దక్కేవరకు" అంటూ ప్రతిఒక్కరిలో ధైర్యాన్ని నూరిపోసి విజయ శిఖరాలను అధిరోహించేలా ప్రేరణ ఇచ్చారు. "బంధాలు బంధువులూ బూటకం..మనిషి జీవితమే ఒక వింత నాటకం" అంటూ సమాజం ఎంత మేర దిగజారిందోనన్న బాధ తన పద్యంలో వ్యక్తపరిచారు. "గతాన్ని ఆలోచిస్తే సమయం వృథా... పదే పదే గుర్తు చేసుకుంటే తీరని వ్యథ" అని మరో పద్యంలో సమయ ప్రాధాన్యతను వివరించారు. ఇలా అన్ని పద్యాల్లో తనదైన కోణాన్ని జొప్పించి పదునైన అస్త్రాలను మనపైకి వదిలారు. ఈ పుస్తకం ప్రతిఒక్కరూ చదవదగింది. ప్రతి ఇంట్లో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని నా భావన. తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఇటువంటి పద్యాలను పిల్లలతో చదివించడం వల్ల వారిలో పఠనాభిలాష పెంపొందడంతో పాటు నైతిక విలువలతో కూడిన జీవితం అలవడుతుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. శర్మ సీహెచ్., కలం నుంచి భవిష్యత్‌లో మరిన్ని రచనలు రావాలని ఆకాంక్షిద్దాం.




**- పాణిగ్రాహి రాజశేఖర్, 9951185876**

## పుస్తకాల తోటలో (24)

**డా: అమ్మిన@7729883223.**

నేటి తరం తెలుగు బాలసాహిత్యంలో వస్తున్న విభిన్న మార్పుల్లో భాగం గా వచ్చిన ప్రక్రియ "స్వగతం" ఖమ్మం రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు అధ్యాపకుడు సయ్యద్ షఫీ ఆలోచనల ఆధారంగా రూపొందిందే "సోపతిగాళ్ల స్వగతాలు" సంకలనం, తన పాఠ్యాంశాల బోధనలో భాగంగా "చెరువు స్వగతం" కలిగించిన ప్రేరణతో తన విద్యార్థులకు సంబంధించిన స్వీయ సంఘటనలే "స్వగతాలు"గా వ్రాయించి సంకలనంగా ప్రచురించి బాల సాహిత్యంలో భాగస్వామ్యం చేశారు.

తమ పాఠశాలలోని 60 మంది విద్యార్థులతో వారి జీవిత స్వగతాలను వారిదైన శైలిలో వ్రాయించి, అందులో మేలైన 12 స్వగతాలు ఎంపిక చేసి "సోపతి గాళ్ళ స్వగతాలు" పేరుతో ఆత్మీయ మిత్రుల ఆర్థిక సాయంతో ప్రచురించి ఆదర్శంగా నిలిచారు "సయ్యద్ షఫీ"పాఠశాలకు చెందిన 12 మంది పదవ తరగతి విద్యార్థులస్వగతాలు మనం ఇందులో చదవగలం ప్రతి విద్యార్థి జీవిత కథ ఒక వింత వ్యధ చిన్నతనంలోనే అవమానాలను కోల్పోయి అమ్మమ్మ తాత ఎలా వద్ద పెరిగి ప్రస్తుతం ఖమ్మంలోని ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఆనందం అని ఆవాస కేంద్రంలో ఉండి పదవ తరగతి చదువుతున్న పోలిశెట్టి రాకేష్ రాసుకున్న. స్వగతంలో కరుణ రసం కనిపించిన, అతనిలోని మనో ధైర్యం, తన కుటుంబం పైగల అతని ఆరా ధన భావన, కష్టపడి చదివి పోలీస్ అవ్వాలనే అతడి ఆశయం ఎందరో అనాధ విద్యార్థులకు బోలెడు భరోసా నింపి, స్ఫూర్తిని కలిగిస్తుంది.

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన 'జల్ల కుశల' అనే చిన్నారి వ్రాసుకున్న స్వగతం ఎంతో ఆసక్తిగా సాగుతుంది... తను గర్భంలో ఉండగా తల్లికి తప్పిన ప్రాణగండంతో పాటు, తనతో పాటే చెల్లిని కవలలు గా కన్న తల్లి కష్టం గురించి, అంతకుముందే పుట్టి ఉన్న అక్కతో పాటు ముగ్గురు ఆడపిల్లలను ఆ నిరుపేద దంపతులు అనురాగంగా పెంచుకున్న తీరు.. కుశల చదువుకునే పాఠశాల అధ్యాపకులు చూపించే ప్రేమాభిమానాలు పాఠశాల వాతావరణంతో పాటు ఇంట్లో ముగ్గురు అక్క చెల్లెలు కలిసి ఉండే విధానం బంధువులతో ఉండే సంబంధాల గురించి కళ్లకు కట్టినట్టు కుశల వ్రాసిన శైలి చదువుతే ఆ చిన్నారి భవిష్యత్తులో మంచి రచయిత్రి కావడం తథ్యం అనిపిస్తుంది. సివిల్ ఇంజనీర్ కావాలన్న ఆ అమ్మాయి ఆశయం నిజం కావాలని ఆశిద్దాం.




"చింతల రిషిత్" తన తల్లిని ఒక స్నేహితురాలిగా భావిస్తూ పొందిన అనుబంధం తన విద్యాభ్యాసంకు ఆమె అందించే ప్రోత్సహం ఇందులో చక్కగా వ్రాశాడు, ఇది ప్రతి తల్లికి ఆదర్శనీయం. తోట వైష్ణవి వ్రాసుకున్న స్వగతంలో తీరిక లేకుండా ఉండే తండ్రి ఖాళీ దొరికిన సమయంలోనే తన పిల్లలతో ఎలా ఆనందంగా కలిసి గడుపుతాడు.. సెలవు రోజులను అందరూ కలిసి సంతోషంగా ఎలా సద్వినియోగం చేసుకుంటారు.. ప్రతిరోజు రాత్రి భోజనాలు అందరూ కలిసి చేయడంతో పాటు బయట తమకు కలిగిన అనుభవాలు ఒకరికొకరు పంచుకునే తీరు... ఇందులో వైష్ణవి చాలా చక్కగా అక్షరీకరించింది. ఇలా ఇందులోనే 12 మంది స్వగతాలు ఒక్కో సందేశంగా సాగాయి , అవి విద్యార్థుల సొంత విషయాలు గానే కాక ఎందరో భావి పౌరులకు... ఆదర్శంగా ఉండి స్ఫూర్తిని అందిస్తాయి అనడంలో సందేహం లేదు. సోపతి గాళ్ళ స్వగతాలు (స్వగత సంకలనం) పుటలు: 72, ధర: ఉన్నత పాఠశాలలకు ఉచితం, ప్రతులకు: సంపాదకులు సయ్యద్ షఫీ, సెల్:99492 73063.

# నేడే అగ్రరాజ్య అధ్యక్ష పీఠంపై ట్రంప్

- బాధ్యతలు చేపట్టగానే 100 కీలక ఆర్డర్స్‌పై సంతకం
- 'బర్త్ రైట్ పౌరసత్వం'ను రద్దు చేసే అవకాశం
- మెక్సికో-కెనడా దేశాల దిగుమతులపై సుంకాలు పెంపు
- అక్రమ వలసదారులను బహిష్కరించాలని నిర్ణయం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ నేడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. వాషింగ్టన్ డి.సీ.లోని యూఎస్ క్యాపిటల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పలు దేశాధినేతలు, కీలక రాజకీయ నాయకులు, టెక్ దిగ్గజాలు కూడా హాజరుకానున్నారు. ప్రస్తుతం ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే సంచలన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం, అక్రమ వలసదారులను బహిష్కరించాలని ఆయన ఆలోచిస్తున్నారు. అలాగే 'బర్త్ రైట్ పౌరసత్వం'ను రద్దు చేయడం, మెక్సికో–కెనడా దేశాల దిగుమతులపై సుంకాలు విధించడం వంటి నిర్ణయాలు తీసుకుంటానని చెప్పారు. ఆయన అధికారంలోకి వచ్చిన మొదటి రోజుని ఈ నిర్ణయాలకు చర్యలు తీసుకుంటూ ప్రారంభించనున్నారు. తన పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఎన్ని ఆర్డర్లపై సంతకం చేయాలని ఆయన ఇంకా నిర్ణయించలేదు. అయితే, ట్రంప్ సంతకం చేయనున్న ఆర్డర్ల సంఖ్య 'రికార్డు స్థాయిలో' ఉంటుందని ఆయన ఎన్‌బీసీ న్యూస్‌తో తెలిపారు. ఇది 100ని మించి ఉంటుందా అనే ప్రశ్నకు, కనీసం 100కు చేరుకుంటుందని స్పష్టం చేశారు. దీని ద్వారా, ట్రంప్ తన తొలిరోజునే 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం చేయవచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. జో బైడెన్ అధ్యక్షతలోని గత విధానాలను తుంచివేసే ఆర్డర్లను ఆయన సంతకం చేస్తారని భావిస్తున్నారు.



## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక
# కుంభమేళా

- 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోడీ
- ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది
- ఎన్నికల ప్రక్రియను ఈసీ పటిష్ఠం చేస్తోంది



న్యూఢిల్లీ: ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ప్రపంచ దేశాల ప్రజలు ప్రయాగ్‌రాజ్‌కు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. కుంభమేళాకు పెద్ద సంఖ్యలో వస్తున్న యువతను అభినందించారు. దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని చెప్పారు. మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. అయితే.. ఈ నెలలో చివరి ఆదివారం అయిన జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉండడం వల్ల మూడో ఆదివారం మన్‌కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారం చేశారు.

"ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుంది. మన పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నాను" దేశప్రజలందరికీ ముందుగా 'గణతంత్ర దినోత్సవం' శుభాకాంక్షలు. అని అన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి, పటిష్ఠం చేస్తోందని ప్రధాని కొనియాడారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందన్నారు. యువత అంకుర సంస్థల వైపు ఆకర్షితులవుతున్నారని ప్రధాని పేర్కొన్నారు. దీంతో స్టార్టప్ ఇండియా రూపుదిద్దుకుంటోందని.. సమాజంలో పరిస్థితులు మారిపోతున్నాయని అన్నారు. దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని.. దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వెల్లడించారు. నేటి యువత తమ అభివృద్ధి గురించి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కృషి చేస్తోందని వెల్లడించారు. దీపక్ నబం అనే వ్యక్తి తాను స్థాపించిన అంకుర సంస్థ ద్వారా నిరాశ్రయులకు సహాయం చేస్తున్నాడని ప్రశంసించారు.



# ఇంటర్నెట్ వాడకంలో సీటీలను వెనక్కి నెట్టేస్తున్న గ్రామాలు

## వాడకం దారులలో మహిళలే అధికం

న్యూఢిల్లీ : ఇప్పుడు అంతా ఇంటర్నెట్ యుగమే. చిన్నారుల నుంచి పెద్దల వరకు అన్నింటికీ గూగులమ్మ సాయం తీసుకోవాల్సిందే. బాధగా ఉన్నా, సంతోషంగా ఉన్నా.. సోషల్ మీడియాలో పోస్టు పెట్టేయాల్సిందే. ఇన్నాళ్లు పట్టణాలు, నగరాల్లోనే ఇంటర్నెట్ వినియోగించే వాళ్లు ఎక్కువగా ఉంటారనుకునే వాళ్లం.. కానీ తాజాగా విడుదలైన ఓ నివేదిక ఆశ్చర్యకర విశేషాల్ని వెల్లడించింది. భారత్ లో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య భారీగా పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని వాస్తవ పరిస్థితుల్ని ఈ నివేదిక అద్దం పడుతోంది. ఇంతకీ.. ఈ నివేదికలో ఏముందంటే.. గతంలో గూగుల్ లో కంటెంట్ అంతా ఇంగ్లీష్ లో ఉంటుండేది.. కానీ స్థానిక భాషల్లోనూ డిజిటల్ కంటెంట్ అందుబాటులోకి రావడంతో ఇంటర్నెట్ వినియోగించే వాళ్లు భారీగా పెరిగిపోయారంట. అవును.. ఈ ఏడాది చివరి నాటికి మన దేశ జనాభాలో ఇంటర్నెట్ వినియోగించే యూజర్ల సంఖ్య ఏకంగా 90 కోట్లు చేరుకోనుందంట. ఈ విషయాన్ని ఐఏఎంఏఐ, కాంటార్ సంస్థలు.. 'ది ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్ 2024' పేరిట విడుదల చేసిన నివేదికలో వెల్లడించాయి.

అంతకు ముందు ఏడాదితో పోల్చితే.. యాక్టివ్ ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య 8 శాతం పెరిగినట్లు వెల్లడించింది. దీంతో.. ప్రస్తుతం భారత్ లో ఇంటర్నెట్ ని వినియోగిస్తున్న జనాభా 89 కోట్లకు చేరుకుందని మరికొన్ని నెలల్లోనే 90 కోట్ల మార్కును దాటేస్తుందని తెలిపింది. అంతే కాదు.. మొత్తం 130 కోట్ల జనాభాలో 90 కోట్ల జనాభా ఇంటర్నెట్ వినియోగించడం అంటే మామూలు విషయం కాదంటున్నారు విశ్లేషకులు. దాదాపు అన్ని వర్గాల ప్రజలు ఇంటర్నెట్ ద్వారా వివిధ విషయాలకు కనెక్ట్ అవుతున్నారని.. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో ఇదో అభివృద్ధి సూచిక అంటున్నారు. అలాగే.. ఈ మొత్తం వినియోగదారుల్లో గ్రామీణ భారత్‌లోని వినియోగదారుల సంఖ్య 48.8 కోట్లుగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కాగా.. ఇంటర్నెట్ వాడుతున్న మొత్తం జనాభాలో గ్రామీణ ప్రాంతాల్లోని జనాభా వాటా 55 శాతంగా ఉండడం.. గ్రామీణ ప్రాంతాల్లోని ఇంటర్నెట్ వినియోగ పెరుగుదలను స్పష్టంగా సూచిస్తోంది. ఇటీవల కాలంలో ప్రాంతీయ భాషల్లో వెబ్ పోర్టళ్లు, న్యూస్ పోర్టళ్లు సహా చాలా సమాచారం అందుబాటులోకి వచ్చింది. భారీగా పెరుగుతున్న ఇంటర్నెట్ వినియోగానికి ఇదీ ఓ కారణమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతీయ భాషల్లోని కంటెంట్ కోసం ఏకంగా 98 శాతం మంది ఆసక్తి కనబరుస్తున్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. పైగా.. ఇందులో దక్షిణాధి రాష్ట్రాలైన తమిళం, తెలుగు, మళయాళం కంటెంట్ ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఈ భాషల్లోని అవకాశాల్ని అందిపుచ్చుకునేందుకు చాలా సంస్థలు.. వారి కంటెంట్ ను ఈ భాషల్లో ఎక్కువగా అందిస్తుండడంతో.. ఈ ప్రాంతాల్లో రీజనల్ కంటెంట్ వినియోగం భారీగా ఉంది. గ్రామాల్లోనే కాదు పట్టణాల్లోని ఇంటర్నెట్ వినియోగదారుల్లోనూ లోకల్ ల్యాంగ్వేజ్ లలో కంటెంట్ ని ఇష్టపడుతున్న వాళ్లు భారీగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. సగానికి పైగా అంటే దాదాపు 57% మంది ఉన్నట్లు ఈ నివేదిక తెలుపుతుండగా.. ప్లాట్ ఫామ్‌ల్లో స్థానిక భాషల కంటెంట్‌కు గిరాకీ పెరగడాన్ని ఇది సూచిస్తోందంటున్నారు విశ్లేషకులు. ఇంటర్నెట్ వాడుతున్న వాళ్లల్లో మహిళల సంఖ్యా భారీగానే పెరుగుతూ పోతుంది. మొత్తం ఇంటర్నెట్ యూజర్లల్లో ప్రస్తుతం మహిళలు 47 శాతం మంది ఉన్నట్లు తెలుస్తోంది. అంతే కాదండోయ్.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే.. ఇంటర్నెట్ వాడుతున్న మహిళల వాటా ఏకంగా 58 శాతంగా ఉంది.

# మహాకుంభ మేళాలో అగ్నిప్రమాదం



ప్రయాగ : కోట్ల మంది భక్తులతో కిక్కిరిసి ఉన్న మహా కుంభమేళలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్ –5 లోని టెంట్ల నుంచి ఒక్కసారిగా భారీ అగ్నికీలలు ఎగిసిపడడంతో అంతా భయాందోళనలకు గురయ్యారు. పవిత్రమైన త్రివేణి సంగమం వద్ద నదీ స్నానాలు చేసేందుకు కోట్ల మంది భక్తులు తరలివస్తున్నారు. వీరందరికీ వసతులు కల్పించేందుకు ప్రభుత్వం.. నదీ ఒడ్డున భారీ ఏర్పాట్లు చేసింది. ప్రస్తుతం అక్కడే అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అగ్ని ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. టెంట్ లోని భక్తులు వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగానే.. ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే.. అక్కడి భక్తులు భయాందోళనలతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఏమైందో తెలియక.. పేలుడు సంభవించిన ప్రాంతం నుంచి దూరంగా పరుగెత్తేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాదంపై డీఐజీ వైభవ్ కృష్ణ వివరాలు వెల్లడించారు. గీతా ప్రెస్‌లోని టెంట్‌లలో మంటలు చెలరేగినట్లు వెల్లడించారు. ప్రస్తుతానికి ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడించారు. అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టాన్ని తెలుసుకోవడానికి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు మంటలు అదుపులోకి వచ్చాయని తెలిపిన డీఐజీ.. కొన్ని టెంట్లు ఇతర వసతులు కాలిపోయినట్లు వెల్లడించారు. ఈ ప్రమాదంలో చుట్టుపక్కల ఉన్న 30కి పైగా టెంట్లు అగ్ని కీలల్లో చిక్కున్నాయి. అవన్నీ పూర్తిగా దగ్ధం అయినట్లు సమాచారం. మంటలను అదుపు చేసేందుకు ఆరు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. గుడారాలన్ని పక్కపక్కనే ఉండటంతో.. మంటలు అన్ని వైపులా విస్తరించాయి. దీంతో.. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. మహాకుంభమేళా పరిధిలోకి వచ్చే శాస్త్రి బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతంలో వేసిన గుడారాల్లో ఈ మంటలు చెలరేగాయి. ఘటన జరిగిన ప్రాంతంలో పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి. ప్రమాదానికి సంబంధిత వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. అయితే.. ప్రమాదం జరిగిన చోట.. వందలకొద్దీ గుడారాలు ఉండటం ఆందోళనకు గురిచేస్తోంది. కాగా.. ఈ మంటలు పక్కనున్న గుడారాలకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. మరోవైపు.. ఈ ప్రమాదంలో ఎవరికైనా గాయాలు జరిగాయా.. ఎంత నష్టం వాటిల్లింది అన్న విషయాలపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఘటన స్థలికి యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని.. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.. ప్రమాదల నియంత్రణకు, భద్రతకు యూపీ ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు చేపట్టిన నేపథ్యంలో.. క్షణాల వ్యవధిలోనే అగ్ని ప్రమాదాన్ని అధికారులు గుర్తించారు. పేలుడుకు కారణంగా..గ్యాస్ సిలిండర్ గా దాదాపు నిర్ధరించి, అగ్ని కీలల్ని అదుపులోకి తీసుకువచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా పరిస్థితిని తెలుసుకుని అగ్నిప్రమాదంపై స్వయంగా సీఎం ఆదిత్యనాథ్‌తో ఆరా తీశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కోటాలో విద్యార్ధుల ఆత్మహత్యలు
# లవ్ అఫైర్స్ వల్లే

- రాజస్థాన్ విద్యా మంత్రి వివాదస్పద వ్యాఖ్యలు
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన మంత్రి వ్యాఖ్యలు



కోటా : కొత్త ఏడాది ప్రారంభమై పట్టుమని 20 రోజులు కూడా కాలేదు.. అప్పుడే ప్రవేశ, పోటీ పరీక్షల కోచింగ్ హబ్‌గా పేరొందిన రాజస్థాన్‌లో ముగ్గురు విద్యార్ధులు బలవన్మరణానికి పాల్పడ్డారు. కోటాలో ప్రతి ఏడాది అధిక సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం అక్కడ షరా మామూలై పోయింది. దీనిపై తాజాగా ఆ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి మదన్ దిల్వార్ మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కోటా ఆత్మహత్యలు చేసుకుంటున్న విద్యార్థుల్లో కొందరు ప్రేమ వ్యవహారాల కారణంగానే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన తేల్చేశాడు. ఈ మేరకు ఓ కార్యక్రమంలో వెల్లడించడం విశేషం. తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, చదువు కోసం పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని ఆయన కోరారు. తమ పిల్లల కదలికలపై తల్లిదండ్రులు ఎల్లవేళలా ఓ కన్నేసి ఉంచాలని సూచించారు. ప్రతి విద్యార్థికి వారికంటూ సొంత అభిరుచి ఉంటుందని, వారి ఆసక్తికి వ్యతిరేకంగా వారి లక్ష్యాలను బలవంతంగా నిర్దేశించడం వల్ల.. వారు తీవ్ర ఒత్తిడికి లోనవుతారని, దీంతో డిప్రెషన్‌కు లోనై విపరీత నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నాడు. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు ఇందులో చాలా తక్కువ పాత్ర ఉండవచ్చు కానీ విద్యార్థుల ర్యాంక్‌లపై తరచుగా చేసే వ్యాఖ్యలతో స్నేహితులు కీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు. కొన్ని సందర్భాల్లో 'ప్రేమ వ్యవహారాలు' వల్ల కూడా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటే విద్యార్యాఉలు నియంత్రణ కోల్పోయినప్పుడు.. వారు తప్పు దిశలో వెళ్లకుండా అడ్డుకోవచ్చని విద్యా మంత్రి దిలావర్ పేర్కొన్నారు. నా మాటలు కొంతమందికి చికాకు కలిగించినప్పటికీ, నేను నిజాయితీగా ఈ విషయాన్ని చెబుతున్నానని ఆయన అన్నారు.

# అమెరికా కూడా టిక్ టాక్ బ్యాన్?

- అగ్రరాజ్యంలో టిక్‌టాక్ ఉపయోగిస్తున్న 17 కోట్ల మంది జనాభా
- ఫెడరల్ బ్యాన్ అమలు కారణంగా నిర్ణయం
- టిక్‌టాక్‌ను కొనసాగించాలని గతంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- అయితే టిక్‌టాక్ మాతృ సంస్థ బైట్‌డాన్స్‌పై యుఎస్ ఆరోపణల పరంపర




వాషింగ్టన్ : టిక్‌టాక్ అమెరికాలో తన యాప్‌ను మూసివేయాలని యోచిస్తోంది. టిక్‌టాక్‌ను నిషేధించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. అమెరికాలో 17 కోట్ల మంది టిక్‌టాక్‌ని ఉపయోగిస్తున్నారు. ఫెడరల్ బ్యాన్ అమలు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే అమెరికాలో టిక్‌టాక్‌ను కొనసాగించాలనుకుంటున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

**1. చైనా ప్రభుత్వం కింద టిక్‌టాక్ :** టిక్‌టాక్ జాతీయ భద్రతకు ముప్పు అని ఎఫ్‌బీఐ డైరెక్టర్ క్రిస్ వ్రే అన్నారు. చైనా ప్రభుత్వం బైట్‌డాన్స్‌ను సమాచారాన్ని పంచుకోవడానికి లేదా ప్రభుత్వ సాధనంగా పని చేయడానికి బలవంతం చేయగలదని ఆయన చెప్పారు. బైట్‌డాన్స్‌లో చైనా ప్రభుత్వానికి కొన్ని హక్కులు ఉన్నాయని కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది.

**2. అమెరికన్ వినియోగదారులను ప్రభావితం చేసే ప్రమాదం :** టిక్‌టాక్ వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఎఫ్‌బీఐ డైరెక్టర్ రే అన్నారు. ప్రజలను ప్రభావితం చేయడానికి లేదా వారి ఫోన్‌లను నియంత్రించడానికి చైనా ప్రభుత్వం టిక్‌టాక్‌ను ఉపయోగించవచ్చని ఆయన తెలిపారు.

చైనా ప్రభుత్వం మిలియన్ల మంది వినియోగదారుల డేటాను సేకరించి ప్రజలను ప్రభావితం చేయడానికి టిక్‌టాక్ అల్గారిథమ్‌ను ఉపయోగించగలదని పేర్కొన్నారు. నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ మాజీ డైరెక్టర్ పాల్ నకసోన్ కూడా టిక్‌టాక్ సేకరించే డేటా, వినియోగదారులకు సమాచారాన్ని అందించడానికి ఉపయోగించే అల్గారిథమ్‌లు, "అల్గారిథమ్‌లను నియంత్రించే వ్యక్తుల" గురించి ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు.

**3. వినియోగదారుల డేటాను చైనా ప్రభుత్వానికి అందజేస్తున్నారనే ఆరోపణలు**

2017 చట్టం ప్రకారం, చైనా ప్రభుత్వం టిక్‌టాక్ వినియోగదారుల డేటాను ఇవ్వాలని బైట్‌డాన్స్‌ను బలవంతం చేయగలదని పార్లమెంటు సభ్యులు అంటున్నారు. టిక్‌టాక్ తన కంపెనీ కాలిఫోర్నియా, డెలావేర్‌లో రిజిస్టర్ చేయడం వల్ల ఇది యుఎస్ చట్టాల పరిధిలోకి వస్తుందని చెప్పారు. టిక్‌టాక్ సీఈఓ మాట్లాడుతూ.. తాను అమెరికా వినియోగదారుల డేటాను చైనా ప్రభుత్వానికి ఎప్పుడూ ఇవ్వలేదని, ఇవ్వబోనని చెప్పారు.

**4. పిల్లల మానసిక ఆరోగ్యంపై చెడు ప్రభావం :** మార్చి 2022లో, టిక్‌టాక్ పిల్లల మానసిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందా అనే దానిపై ఎనిమిది రాష్ట్రాలు దర్యాప్తు ప్రారంభించాయి. అక్టోబర్ 2024లో, అటార్నీ జనరల్ టిక్‌టాక్‌పై పిల్లలకు హాని కలిగించారనే ఆరోపణలపై దావా వేశారు.

**5. జర్నలిస్టులపై గూఢచర్యం :** డిసెంబర్ 2022లో, కొంతమంది ఉద్యోగులు టిక్‌టాక్ వినియోగదారుల డేటాను సరిగ్గా యాక్సెస్ చేశారని బైట్‌డాన్స్ తెలిపింది. కంపెనీ సమాచారం లీక్ కావడంపై విచారణ సందర్భంగా ఈ ఏడాది ప్రారంభంలో కంపెనీకి చెందిన కొందరు ఉద్యోగులు ఇలా చేశారు. ఈ ఉద్యోగులు ఇద్దరు జర్నలిస్టులకు సంబంధించిన సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో పాల్గొన్న నలుగురు బైట్‌డాన్స్ ఉద్యోగులను ఇద్దరు చైనాలో, ఇద్దరు యునైటెడ్ స్టేట్స్‌లో పనిచేసి తొలగించారని విషయం తెలిసిన వ్యక్తి రాయిటర్స్‌తో చెప్పారు. వినియోగదారుల డేటాను రక్షించేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ అధికారులు తెలిపారు.

# బాధ్యతల స్వీకరణ తర్వాత భారత్ పర్యటనకు ట్రంప్?

- పలు ఆంగ్ల పత్రికల్లో వరుస కథనాలు
- వైట్‌హౌస్‌లో జరిగే దేశాధినేతల సమావేశానికి రావాలని మోడీకి ఆహ్వానం?



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన భారత్ లో పర్యటించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు చైనా లోనూ పర్యటించే అవకాశాలున్నాయని సమాచారం. ఈమేరకు పలు ఆంగ్లపత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. తాను అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ అనంతరం చైనాలో పర్యటించనున్నట్లు సమాచారం. మరోవైపు.. భారత్ లో పర్యటించే అంశంపైనా సలహాదారులతో చర్చలు జరిపినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. "ట్రంప్ ఇండియా వెళ్లే అవకాశం గురించి కూడా సలహాదారులతో మాట్లాడారని తెలిసింది" నివేదించింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గత నెల క్రిస్మస్ సమయంలో వాషింగ్టన్ వెళ్లిన సమయంలోనే ప్రాథమిక చర్చలు ప్రారంభమయ్యాయని తెలిసింది. ఆస్ట్రేలియా, జపాన్ మరియు యునైటెడ్ స్టేట్స్ నాయకులతో కూడిన క్వాడ్ సమ్మిట్‌ను భారతదేశం నిర్వహించనుంది. ఈ పర్యటన ఏప్రిల్ ప్రారంభంలో లేదా ఈ సంవత్సరం చివర్లో జరగవచ్చు. దీనికి ముందే, ప్రధాని నరేంద్రమోడీని డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌజ్‌కి ఆహ్వానించే అవకాశం కూడా ఉందని భావిస్తున్నారు. ఈ సమావేశాల అనంతరం ఆయన భారత్‌లో పర్యటిస్తారనేది మీడియా కథనాల సారాంశం. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇటీవల ట్రంప్ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ప్రపంచ శాంతి కోసం ఇరువురం కలిసి సాధ్యమైనంత మేరకు కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. కాబోయే అమెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకారానికి జిన్‌పింగ్ హాజరుకావడం లేదని చైనా ఇదివరకే పేర్కొంది. తమ ప్రతినిధిగా వైస్ ప్రెసిడెంట్ హాన్ జెంగ్‌ను పంపించనున్నట్లు వెల్లడించింది. భారత్ తరఫున విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ ప్రమాణస్వీకారానికి హాజరుకానున్న విషయం తెలిసిందే. 47వ అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ సోమవారం ప్రమాణం చేయనున్నారు. క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్ ఆవరణలో ఈ కార్యక్రమం జరగనుంది. మరోవైపు ప్రమాణస్వీకార నేపథ్యంలో ట్రంప్, ఆయన సతీమణి మెలానియా కుమారుడు బారన్‌లు డల్లాస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు.

# రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు

- వాక్ స్వాతంత్ర్య పరిమితులను దాటాయని ఆరోపణలు
- జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని ఫిర్యాదులు
- రాహుల్ దేశ ఐక్యతను, సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నారని ఆగ్రహం



న్యూఢిల్లీ: దేశంతోనూ కాంగ్రెస్ పోరాడుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై అస్సాంలోని గువాహటి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. మోన్‌జిత్ చాటియా అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వాక్ స్వాతంత్ర్య పరిమితులను దాటాయని, అవి జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని చాటియా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు అశాంతితో పాటు, వేర్పాటువాద భావాలు కలిగిన వారిని రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు. 'ప్రతిపక్ష నాయకుడిగా.. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత రాహుల్ కు ఉంది. కానీ, ఆయన అందుకు బదులుగా అబద్ధాలు వ్యాప్తి చేసి దేశ ఐక్యతను, సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నారు' అని చాటియా ఆరోపించారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని ఇటీవల ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'ఆరెస్సెస్ వంటి మా భావజాలం వేల సంవత్సరాల నాటిది. భాజపా , ఆరెస్సెస్ దేశంలోని ప్రతి సంస్థను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయి. మేము ఇప్పుడు భాజపా, ఆరెస్సెస్‌తోపాటు భారత దేశంపై కూడా పోరాడుతున్నాం' అని వ్యాఖ్యానించారు. ఈవ్యాఖ్యలను పలువురు కేంద్ర మంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బయటపడిందని భాజపా జాతీయాధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు.

# భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్తత

- సరిహద్దు దళాల జోక్యంతో ముగిసిన వివాదం..



న్యూఢిల్లీః షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయిన తర్వాత భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రస్తుతం మహ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత వ్యతిరేక విధానాలను అవలంభిస్తోంది. ముఖ్యం పాకిస్తాన్‌తో సంబంధాలను బలోపేతం చేసుకుంటోంది. మరోవైపు ఆ దేశంలోని మైనారిటీలు, ప్రధానం హిందువులను టార్గెట్ చేస్తూ దాడులు చేస్తున్నారు. ఇక బంగ్లా మాజీ ఆర్మీ అధికారులు భారత్‌కి వార్నింగ్ ఇచ్చే స్థాయికి ఎదిగారు. దీనికి తోడు ఇటీవల భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కూడా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇటీవల సరిహద్దు ప్రాంతంలో మన దేశంలో బీఎస్ఎఫ్ కంచె నిర్మిస్తుంటే, దీనికి బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్‌అ భ్యంతరం చెప్పింది. ఇది వివాదానికి కారణమైంది. తాజాగా, సరిహద్దుల్లో ఇరు దేశాల రైతుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సంఘటన సుఖ్‌దేవ్ పూర్ సరిహద్దు అవుట్‌పోస్ట్ సమీపంలో జరిగింది. అంతర్జాతీయ సరిహద్దు వద్ద పనిచేసుకుంటున్న భారత రైతులు, బంగ్లాదేశ్ రైతులు తమ పంటను దొంగిలించారని ఆరోపించారు. దీంతో ఇరు దేశాల సైనికులు సరిహద్దు వద్దకు చేరుకుని ఘర్షణ పడ్డారు. రెండు వైపుల భారీ సంఖ్యలో జనాలు గుమిగూడారు. తిట్టుకుంటూనే, రాళ్లదాడులకు పాల్పడ్డారు. సకాలంలో బిఎస్ఎఫ్ మరియు బొజాబి సిబ్బంది జోక్యం చేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. భారత రైతులు ప్రశాంతంగా ఉండాలని, సరిహద్దు వివాదాల్లో పాల్గొనవద్దని అభ్యర్థించినట్లు బీఎస్ఎఫ్ చెప్పింది. ఏదైనా ఫిర్యాదులు ఉంటే అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# అమల్లోకి 'గాజా' శాంతి ఒప్పందం

- చివరివరకు ఇజ్రాయెల్ దాడులు



గాజా: గాజాలో ఎట్టకేలకు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకే ఇది అమల్లోకి రావాల్సి ఉండగా.. దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కావడంతో తొలుత శాంతి ఒప్పందం అమలుపై సందిగ్ధత నెలకొంది. చివరకు ముగ్గురు బందీల వివరాలను హమాస్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం అమలుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ ముగ్గురు బందీలు నేడు విడుదల కానున్నట్లు తెలుస్తోంది. పదిహేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్– హమాస్‌లు ఇటీవల ఓ అంగీకారానికి వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. హమాస్ చెర నుంచి విడుదల కావాల్సిన బందీల జాబితా అందేవరకు ఒప్పందం అమలుకు ముందుకొచ్చే ప్రసక్తే లేదని నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సేనలు గాజాపై దాడులు చేసినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందగా.. 25 మంది గాయపడినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో బందీల వివరాలు అందజేయడంలో ఆలస్యమయ్యిందని హమాస్ చెప్పింది. ఎట్టకేలకు వివరాలు వెల్లడించడంతో.. కాల్పుల విరమణ అమలుకు మార్గం సుగమమైంది.

# రాహుల్‌పై నడ్డా నిప్పులు..

- చరిత్ర గురించి అవగాహన లేదని మండిపాటు



న్యూఢిల్లీః బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన చరిత్రపై అవగాహన లేని వ్యక్తిగా అభివర్ణించారు. తన తండ్రి, నానమ్మ, ముత్తాతలు రాజ్యాంగాన్ని తారుమారు చేయాలని చేసిన ప్రయత్నాలను రాహుల్‌కు తెలియదని ఆరోపించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న నడ్డా, 65 సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం, దాని స్వరూపాన్ని మార్చేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. నడ్డా, రాహుల్ గాంధీ రాసి ఇచ్చిన స్పీచ్‌లను మాత్రమే చదువుతారు, వారు చరిత్రను అర్థం చేసుకోకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, రాజ్యాంగాన్ని ఎవరు మార్చారు, ఎవరు రక్షించారు, ప్రాథమిక నిబంధనలను ఎవరు నాశనం చేశారనే విషయాలను గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగం మార్పు కోసం చేసిన ప్రయత్నాలను కూడా రాహుల్‌కు తెలియదని అన్నారు. ఆయన ఆర్టికల్ 370, ఆర్టికల్ 35(ఏ)లను అంబేద్కర్ వ్యతిరేకించినా మొదటి ప్రధాని నెహ్రూ అమలు చేసినట్లు పేర్కొన్నారు.

# భారత ప్రధాని మోడీతో పాడ్‌కాస్ట్

- త్వరలో నిర్వహిస్తానని లెక్స్ ఫ్రిడ్‌మాన్ వెల్లడి

వాషింగ్టన్ : భారత ప్రధాని నరేంద్ర మోదీ తో తాను త్వరలో పాడ్‌కాస్ట్ నిర్వహిస్తానని అమెరికాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడు, పాడ్‌కాస్ట్ హోస్ట్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ ( పేర్కొన్నారు. తాను త్వరలో భారత్‌లో పర్యటించనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'నేను భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాడ్‌కాస్ట్ నిర్వహిస్తా. ఇది ఫిబ్రవరి చివరిలో ఉంటుంది. ఇప్పటివరకు భారత్‌ను ఎప్పుడూ సందర్శించలేదు. అక్కడి శక్తిమంతమైన, చరిత్రాత్మక సంస్కృతి, అద్భుతమైన ప్రదేశాలను సందర్శించేందుకు ఎదురు చూస్తున్నా' అని ఫ్రిడ్‌మాన్ రాసుకొచ్చారు. అయితే, ఈ పాడ్‌కాస్ట్‌పై ప్రధాని కార్యాలయం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫ్రిడ్‌మాన్ 2018 నుంచి 'లెక్స్ ఫ్రిడ్‌మాన్' పేరుతో పాడ్‌కాస్ట్‌లు నిర్వహిస్తున్నారు.



# సిద్ధాంతాలకు కట్టుబడి బిజెపి పనిచేస్తుంది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ గెలువుకోసం కృషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడం కోసం కీలక పాత్ర పోషించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం బంజారాహిల్స్ లోని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యాలయంలో మియాపూర్ , మాదాపూర్ , కొండాపూర్ డివిజన్ల లోని పలువురు తెలుగుదేశం పార్టీ నుండి నల్లూరి పట్టాభి రామ్, కనికంటి ప్రభాకర్ రావు ,అంకమ్మ చౌదరి, బ్రహ్మ, వెంకటేష్, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి ,సాగర్, నరసింహ మొదలగు వారు భారతీయ జనతా పార్టీలో చేరగా వారిని కండువా కప్పి పార్టీలోకి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆహ్వానించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, తదనంతరం నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రాలు అందజేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు, పార్టీ ఆదేశాల మేరకు సిద్ధాంతాలకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు, రాబోయే రోజుల్లో ఈ ఎన్నికలు జరిగిన పార్టీ గెలువుకోసం కృషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని సూచించారు, అలవికాని అమలకు నోచుకోని , హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనీ, 12 నెలలలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని, తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ,ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని ,మనం రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరిస్తూ, భారతీయ జనతా పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తే అధికారంలోకి రావడం తథ్యం అన్నారు, ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేశ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్, పాల్గొన్నారు.

# ముగిసిన సింగపూర్ పర్యటన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. అక్కడ నుంచి ఆదివారం సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు దావోస్ కు బయల్దేరనున్నారు. సోమవారం దావోస్ కు చేరుకుంటారు.

అక్కడ నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ప్రపంచ వేదికపై తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటి చెప్పి హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్య స్థానంగా పరిచయం చేసే భారీ లక్ష్యంతో రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటనకు బయల్దేరుతోంది.

సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది. చివరి రోజున సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్, సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్ హార్డ్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వారికి వివరించారు.

✓ పర్యటన విజయవంతం

సింగపూర్లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది. వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చల్లో పాల్గొంది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్కు ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. దాదావు రూ.450 కోట్లతో ఈ పార్కును అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

# బీజేపీ ఎంపీ అర్వింద్ మాటలు కాదు
# చేతల్లో చూపించాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీజేపీ పై విమర్శలు గుప్పించారు. పసువు బోర్డు ప్రకటన కేవలం బీజేపీ కార్యక్రమంలా జరిగిందని, ప్రొటోకాల్ పాటించలేదని.. రాష్ట్ర మంత్రులు, మాలాంటి ప్రజాప్రతినిధులను ఇన్ వాల్వ్ చేయలేదని ఆమె దుయ్యబట్టారు. ఆదివారం నిజామాబాద్లో పర్యటిస్తున్న కవిత.. బీఆర్ఎస్ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేశారని.. 2014 కు ముందు మేము మాటిచ్చామని, తాను ఎంపీగా ఉన్నవుడు దాదావు 30 డాక్యుమెంట్లు తయారు చేసామని చెప్పారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్కు, ప్రధాని మోదీకి ఉత్తరం రాయడం మొదలు అనేక ప్రయత్నాలు చేసామని తెలిపారు. పసువు బోర్డుతో పాటు మద్దతు ధర ఇవ్వాలని త్రిముఖ వ్యూహంతో వెళ్ళామని చెప్పారు. పసువుకు మద్దతు ధర రూ.15 వేలు ఉండాలని డిమాండ్ చేశామని, విదేశాల నుండి దిగుమతులు డబుల్ అయ్యాయని, పసువు మీద దృష్టి పెట్టే వారైతే దిగుమతులు తగ్గించాలని కవిత అన్నారు. రాజకీయం కోసం కాకపోతే వెంటనే మద్దతు ధర ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ అర్వింద్కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటేనని, మేము ప్రయత్నాలు చేసినవుడు ఆయన రాజకీయాల్లో లేరని, తండ్రి చాటు బిడ్డలా ఉన్నారని అన్నారు. రీజనల్ పసువు బోర్డు మేమే తెచ్చామని, పసువు బోర్డు వెస్ట్, స్పైసిస్ బోర్డు చాలు అన్న ఎంపీ అర్వింద్ ఇప్పుడు ఎందుకు తెచ్చారని కవిత ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వేల్పూర్ వద్ద స్పైసెస్ బోర్డు ఏర్పాటు చేసామని, కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కవిత అన్నారు. జక్రాన్ పల్లి వద్ద ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ అర్వింద్ మాటలు చెప్పడం కాదని, చేతల్లో చూపించాలన్నారు. పసువు బోర్డులో అందరికీ అవకాశం ఇవ్వాలని, బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి రైతుల కోసం పని చేయాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

# ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌పై విష ప్రచారం

● ఒక్క అవకాశం అంటూ... విద్యుత్ వ్యవస్థ విధ్వంసం ● త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా సూర్యఘర్ పథకం అమలు

● నాణ్యమైన విద్యుత్ సరఫరా చూసి ఓర్వలేకున్న జగన్ ● ఢిల్లీ స్థాయిలో తెలిసిన జగన్ విధ్వంస పాలన

● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి, : ఒక్క అవకాశం అంటూ ప్రజలను మోసం చేసి గత ఐదేళ్లు అధికారం చేపట్టిన జగన్... రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టడమే కాకుండా.. ఎస్సీ, ఎస్టీలకు అందించే ఉచిత విద్యుత్ విషయంలోనూ విష ప్రచారం చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. దళిత, గిరిజనుల ఉచిత విద్యుత్ పథకానికి తూట్లు అంటూ వైసీపీ నేతలు సాక్షి పత్రికలో ప్రచారం చేయడాన్ని మంత్రి ఖండించారు. గత ఐదేళ్లు విద్యుత్ వ్యవస్థపై కక్ష పెట్టుకున్న జగన్.. దానిని విధ్వంసం చేసినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవంతో అనతికాలంలోనే సరిదిద్దారని ఆయన తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్ తో పాటు ప్రజలకు నాణ్యమైన కరెంట్ ను ఎటువంటి అంతరాయాలూ లేకుండా కూటమి ప్రభుత్వం అందించడాన్ని చూసి... సైకో జగన్ తట్టుకోలేక పోతున్నాడన్నారు. ఫీడర్ లెవల్ లోనే రైతులకు అందుతున్న నాణ్యమైన విద్యుత్ ను.. జగన్ అండ్ కో... వైసీపీ బ్యాచ్... తమ అసత్య ప్రచారాలతో అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. కుప్పం నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ పథకాన్ని త్వరలోనే రాష్ట్రం అంతటా అమలు చేస్తామని ప్రకటించారు. అదే విధంగా సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర ఫలకాలను ఉచితంగానే అమర్చుతున్నామని తెలిపారు. ఎటువంటి అదనపు భారాలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే సూర్య ఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుతో జగన్ కు వచ్చిన నష్టమేంటే ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి సవాలు విసిరారు.

జగన్ విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి...

గత ఐదేళ్ల పాలన సాక్షిగా... జగన్ చేసిన విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి కూడా వెళ్లిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. దేశంలో జరిగే అభివృద్ధి సంబంధ విప్లవాత్మకమైన మార్పులను అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందు ఉంటారని ఆయన వెల్లడించారు. అదే విధంగా ఎటువంటి మంచి పథకంపైన అయినా... విషం చిమ్మి వ్యవస్థలను నాశనం చేసే విషయంలో జగన్ ముందు ఉంటాడని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో... జగన్ గర్వంగా చెప్పుకునే పథకం ఒక్కటైనా ఉందా అంటూ వైసీపీ నేతలను మంత్రి ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర – రాష్ట్ర ప్రాయోజిక పథకాలైన.. సూర్య ఘర్, పీఎం కుసుమ్ అమలుతో విద్యుత్ వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. సూర్యఘర్ పథకంలో విద్యుత్ గృహ వినియోగదారులకు, పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు సంబంధించి వ్యవసాయ వినియోగానికి నాణ్యమైన విద్యుత్ అందడంతో పాటు మిగులు కరెంట్ ను గ్రిడ్ కు పంపి వినియోగదారులు ఆర్థికంగా వెసులుబాటు పొందే అవకాశం కూడా ఉందని వెల్లడించారు. పథకాలు పూర్తి స్థాయి అమలు తరువాత వాటి ప్రయోజనాలు మరింతగా ప్రజలకు చేరతాయని మంత్రి స్పష్టం చేశారు. అవినీతిలో కూరుకుపోయిన గత వైసీపీ ప్రభుత్వం.. నిర్లక్ష్యం చేసిన పథకాలను... కూటమి ప్రభుత్వం అందిపుచ్చుకుని.. ప్రజలకు లబ్ధి చేకూరేలా వాటిని అమలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ మూకలు... సాక్షి పత్రికను అడ్డం పెట్టుకుని సంక్షేమ పథకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఇటువంటి విష ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రజల త్యాగానికి అర్థం లేదా?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకుంటే ప్రజలకు జరిగే ఆ కాస్త న్యాయం కూడా జరిగేలా లేదని ఎమ్మెల్సీ కోదండరాం అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ప్రత్యేక తెలంగాణ కోసం.. ఆ రాష్ట్ర ప్రజల చేసిన త్యాగానికి సైతం అర్థం లేకుండా పోతుందని ఆయన ఆవేదన చెందారు.గత కేసీఆర్ పాలనలో తప్పులు జరిగాయని ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం విమర్శించారు. ఎవరూ ప్రశ్నించొద్దంటే కుదరని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా తప్పులు చేసి అధికారం దుర్వినియోగం చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆదివారం సూర్యాపేటలో ప్రొ. కోదండరాం మాట్లాడుతూ.. పన్ను రూపంలో ప్రజలు కడుతోన్న సొత్తును జాగ్రత్తగా ఖర్చు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటారన్నారు. ప్రజలకు సంక్షేమం కావాలంటే ఆంక్షలు, పాలకులు అనుభవించాలంటే నిబంధనలు ఉండొద్దన్నట్లుగా ప్రస్తుత రాజకీయాలు నడుస్తున్నాయని ఎమ్మెల్సీ, ప్రొ. కోదండరామ్ ఆవేదన వ్యక్తం చేశారు.

అడ్డగోలు సంపాదనలకు రాజ్యాంగం అడ్డొస్తుందని పాలకులు భావిస్తున్నారని.. అందుకే వాటిని మార్చాలని వారు అనుకోంటున్నారని ఆయన విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకుంటే ప్రజలకు జరిగే ఆ కాస్త న్యాయం కూడా జరిగేలా లేదని అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ప్రత్యేక తెలంగాణ కోసం.. ఆ రాష్ట్ర ప్రజల చేసిన త్యాగానికి సైతం అర్థం లేకుండా పోతుందని ఆయన ఆవేదన చెందారు. అమరుల త్యాగ ఫలం ఫలించాలంటే ప్రజలు ఆశించిన సంక్షేమం అందాల్సి ఉందన్నారు. తెలంగాణా అమర వీరుల ఆకాంక్షల మేరకే పాలన జరగాలని ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం పేర్కొన్నారు.

# ప్రపంచ స్థాయికి మన సామర్థ్యం

● హైదరాబాద్‌లోని టిస్ ఎస్ఈఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ రితేష్ ఖున్యాకరి

● విజ్ఞాన్స్‌లో ఘనంగా ముగిసిన కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విద్యార్థుల సామర్థ్యాలను ప్రపంచ స్థాయికి తీసుకువచ్చి ఉన్నత విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని హైదరాబాద్లోని టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ స్టడీస్ (ఎస్ఈఎస్) చైర్పర్సన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రితేష్ ఖున్యాకరి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అకాడమీ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్, డీన్ పీసీఏఫ్, డీన్ ఏఏఏ, డీన్ ఐక్యూఏసీ, టిస్ల సంయుక్త ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ వరా ప్ ఆన్ హార్నెస్సింగ్ ద సైన్స్, టెక్నాలజీ అండ్ సొసైటీ రిలేషన్షిప్ ఫర్ మీనింగ్ఫుల్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై 3 రోజుల పాటు నిర్వహించిన వరా్షప్ను ఆదివారం ఘనంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్లోని టిస్ ఎస్ఈఎస్ చైర్పర్సన్ డాక్టర్ రితేష్ ఖున్యాకరి మాట్లాడుతూ సైన్స్, టెక్నాలజీ మరియు సమాజం మధ్య సంబంధాన్ని సులభంగా అర్థం చేసుకోవడమే కాకుండా, ఇది ఉన్నత విద్యలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రామాణికమైన మార్పులకు ఈ వరా ప్ దోహదపడుతుందన్నారు. ఆధునిక సాంకేతికత, పరిష్కారాలు మరియు విద్యా విధానాలు సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో, అవి విద్యార్థుల కోసం మరింత సమర్థవంతమైన, జ్ఞానంతో కూడిన ఉన్నత విద్యా విధానాలను రూపకల్పన చేయడానికి ఎలా ఉపయోగపడతాయో వివరించారు. ఈ వరా ప్ సమాజంలో విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క విస్తృత ప్రయోజనాలను వివరించడం, విద్యార్థులలో ఆలోచనా శక్తిని పెంచడం, అలాగే పరిశోధనా వాతావరణాన్ని మెరుగుపరచడం ద్వారా విద్యా రంగంలో నూతన మార్పులను ఆవిష్కరించడానికి ఉపయోగపడుతుందన్నారు. సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాల రూపకల్పన జరగాలన్నారు. సమాజానికి అవసరమైన నైపుణ్యాలు, టెక్నాలజీ సంబంధిత మార్పులను అధ్యాపకులు ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. ఉన్నత విద్యలో తరగతులు, కోర్సులు, రీసెర్చ్ కార్యక్రమాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా దగ్గర చేయాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వాలన్నారు. విజ్ఞానశాస్త్రం, సాంకేతికత మరియు ఆవిష్కరణల ద్వారా మాత్రమే సామాజిక సమస్యలకు పరిష్కారాలను చూపెట్టగలమన్నారు. విద్యా సంస్థలు, పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం తీసుకురావాలన్నారు. విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు సామాజిక అంశాలను పరిష్కరించడంలో శాస్త్ర విధానాలు ఎలా ఉపయోగపడతాయో నేర్పడం చాలా ముఖ్యమన్నారు. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించేందుకు శాస్త్రసాంకేతికత ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సమాజంలోని వివిధ వర్గాలను విద్యారంగంలో భాగస్వామ్యం చేయడం, సైన్స్ టెక్నాలజీ ప్రయోజనాలు సామాన్య ప్రజలకు ఎలా ఉపయోగపడతాయో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ముగింపు కార్యక్రమంలో హైదరాబాద్లోని టిస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అర్జున్ సేన్గుప్త, ముంబాయిలోని టిస్ సీనియర్ రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ రఫిఖ్ షేక్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఏఏఫ్డీ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు, డి.ఎ.లను వెంటనే విడుదల చేయాలి

● ఉద్యోగ విరమణ వయస్సు పెంచే ఆలోచన సరికాదు

● పిఆర్‌సి నివేదికను బహిరంగపరిచి, అమలు చేయాలి ● సిపిఎస్ విధానం రద్దు చేయాలి ● విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని టీపీటీఎఫ్ డిమాండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం తేది. 19'01'2025 హైదరాబాద్, గన్ఫౌండ్రి టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి విద్యారంగ, ఉపాధ్యాయరంగ కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టినారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం.ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి, పి.నారాయణమ్మ, డి. శ్రీనివాస్, ఎం.లక్ష్మయ్య యాదవ్, బి.రాజు రాష్ట్ర కార్యదర్శులు ఎస్.విజయ్, బోగ రమేష్, దామెర రాజయ్య, సిద్దోజు కవితలు పాల్గొన్నారు. టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల కమిటీని వేసినప్పటికీ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతున్నదని, సంఘాలతో కనీసం చర్చించడం లేదని తెలిపారు. ఉపాధ్యాయుల తమ ఆర్థిక అవసరాల కోసం పెట్టుకున్న జిపిఎఫ్ లోన్లు, జిఐఎస్ లోన్లు, సరెండర్లీవు, సప్లమెంటరీ బిల్లులు సంవత్సరానికి పైగా విడుదల చేయకపోవడంతో ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే పెండిరగ్లో ఉన్న ఉపాధ్యాయుల వివిధ రకాల బిల్లులను, డి.ఎ.లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2వ పిఆర్సి కమిటీని నియమించింది. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పిఆర్సి ఫిట్మెంట్కు సంబంధించి సిఫార్సులను తీసుకున్నప్పటికీ పిఆర్సి నివేదికను ఇప్పటి వరకు బహిరంగపర్చలేదు అన్నారు. ప్రభుత్వం పిఆర్సి నివేదికను బహిరంగ పరిచి, వెంటనే అమలు చేయాలని కోరారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సును రెండు లేదా మూడు సంవత్సరాలకు పెంచే విధం గా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య దృష్ట్యా ప్రభు త్వం ఉద్యోగ విరమణ వయస్సు పెంచే ఆలోచలను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. తుక్కుగూడ ప్రధా నోపాధ్యాయులపై జరిగిన దాడిని నిరసిస్తూ రేవు జరిగే నల్లబ్యాడ్జీల కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా?

● ప్రజాపాలన దరఖాస్తులకు కూడా రేషన్ కార్డులు ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బీఆర్ఎస్ విజయం

● మీ సేవా దరఖాస్తులు కూడా పరిగణనలోకి తీసుకోవాలి ● దరఖాస్తులు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని చెప్పడాన్ని స్వాగతిస్తున్నాం ● పెరిగిన ద్రవ్యోల్బణం ఆధారంగా రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి పెంచాలి

● మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా.. ప్రజాపాలన దరఖాస్తులకు కూడా రేషన్ కార్డులు ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బీఆర్ఎస్ విజయమని మాజీ మంత్రి హరీశ్రావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. మీ సేవా దరఖాస్తులు కూడా పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని, దరఖాస్తులు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. పెరిగిన ద్రవ్యోల్బణం ఆధారంగా రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి పెంచాలని మరోసారి డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజలను మోసం చేయాలని చూసిన ప్రతిసారి, మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటామని, నిలదీస్తూనే ఉంటామని హరీశ్రావు పేర్కొన్నారు. పేదలకు రేషన్ కార్డులు అందకుండా చేస్తున్నారని, కోతలు విధిస్తున్నారని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాయడంతో పాటు, పత్రికా సమావేశం నిర్వహించి నిలదీస్తే గాని ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కాలేదని హరీశ్రావు అన్నారు. కుల గణన దరఖాస్తులతోపాటు, ప్రజాపాలన దరఖాస్తులకు రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం, ఇది తుది జాబితా కాదని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రభుత్వంపై ఒత్తిడి చేసి చెప్పించడం బీఆర్ఎస్ విజయమని ఆయన అన్నారు. ఆదాయ పెంపు విషయంలో ప్రభుత్వం మౌనంగా ఉండటం వల్ల లక్షల మంది నిరుపేద వర్గాలు రేషన్ కార్డులకు దూరం అవుతాయని మరొక్క సారి గుర్తు చేస్తున్నామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పొందేందుకు వీలుగా ఆదాయ, భూ పరిమితి నిబంధనల్లో మార్పులు చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 60 వేలు, పట్టణాల్లో రూ. 75 వేలు ఉంటే, దాన్ని గ్రామాల్లో రూ. లక్షా 50 వేలకు, పట్టణాల్లో రూ. 2.50 లక్షలకు పెంచారన్నారు. మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట 5 ఎకరాలుగా ఉన్న పరిమితిని మాగాణి మూడున్నరకు, మెట్ట ఏడున్నర ఎకరాలకు పెంచారని చెప్పారు. దీనివల్ల లక్షల మంది నిరుపేదలకు రేషన్ కార్డు పొందే అర్హతను కేసీఆర్ ప్రభుత్వం కల్పించిందన్నారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆదాయ పరిమితితో పాటు భూ పరిమితి పెంచుతూ నిబంధనల్లో మార్పు చేయాలని తెలంగాణ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నామని హరీశ్రావు అన్నారు. తద్వారా ఆశాలు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, జర్నలిస్టులు.. ఇతర అల్పాదాయ వర్గాలు, పేదలు రేషన్ కార్డులు పొందే వీలు ఉంటుందని స్పష్టం చేస్తున్నామన్నారు. పల్లెల్లో అయినా పట్టణాల్లో అయినా కూలీ ఎక్కడైనా నిరుపేదేనని, కాబట్టి పల్లెలు పట్టణాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, 20 రోజుల పనిదినాల నిబంధన తొలగించాలని, భరోసా పథకాన్ని ఉపాధి హామీకి లింకు చేయకుండా అర్హులైన అందరికీ వర్తింప చేయాలని కోరుతున్నామన్నారు. నిరుపేదలకు ఆసరాగా ఉండే రేషన్ కార్డు జారీ ప్రక్రియలో ప్రభుత్వం కోతలు విధించడం సరికాదని హరీశ్రావు హితవు పలికారు

# త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు మొదలుపెట్టింది. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం మార్చి 31వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఆ ఎన్నికపై కాంగ్రెస్ గురి పెట్టింది. ప్రస్తుతం ఈ స్థానం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిట్టింగ్ స్థానాన్ని మళ్లీ కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ సర్వేలు మొదలుపెట్టినట్లు సమాచారం. ఈసారి ఎన్నికల్లో ఎవరిని అభ్యర్థిగా నియమించాలనే అంశంపై ఇప్పటికే గాంధీ భవన్లో హస్తం నేతలు చర్చించారు. నాలుగు ఉమ్మడి జిల్లాల మంత్రులు, ఇన్చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షుల సమక్షంలో జరిగిన సమావేశంలో సిట్టింగ్ స్థానంగా ఉన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం మళ్లీ కంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేందుకు కావాలసిన స్ట్రేటజీపై చర్చించారు.

టీపీసీసీ చీఫ్గా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎదుర్కొంటున్న తొలి ఎన్నికలు కావడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ఆయన ప్రతిష్టాత్మంగా తీసుకున్నారు. ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో ఒకటైనా నిజామాబాద్ లోకల్ వ్యక్తి కావడంతో మహేష్ గౌడ్కు ఈ ఎన్నికలు సవాల్గా మారాయి. రానున్న గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కనిపించాలంటే ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ల స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవాల్సిందేనని హస్తం నేతలు భావిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా కాంగ్రెస్ ఈ స్థానాన్ని కైవసం చేసుకుంది. అయితే ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీగా సిట్టింగ్ సీటు గెలవడం కాంగ్రెస్ పార్టీకి సవాల్గా మారింది.

సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డిని మరోసారి పోటీ చేయించాలని కొంతమంది కాంగ్రెస్ పెద్దలు కోరినా.. తనకు పోటీ చేసే ఆలోచన లేదని జీవన్ రెడ్డి సున్నితంగా తిరస్కరించారు. దీంతో కొత్త వ్యక్తులు టిక్కెట్ కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వం తరచుగా ఉద్యోగ ప్రకటనలు ఇస్తున్న నేపథ్యంలో కొంతమంది ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమకు సహకరిస్తారనే ఆలోచనతో చాలా మంది కాంగ్రెస్ టిక్కెట్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. ముఖ్యంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, సివిల్స్ కోచింగ్ సెంటర్ అధినేత రమణారెడ్డి, మాజీ పోలీస్ అధికారి గంగాధర్, కోచింగ్ సెంటర్లకు చెందిన మరో అధినేత ప్రసన్న హరికృష్ణ కూడా కాంగ్రెస్ టిక్కెట్ కోసం హస్తం పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రకటన వారం లోపే ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ రెండు రోజుల క్రితం ప్రకటించారు. దీంతో ఆశావహులు తమ ప్రయత్నాలు మరింత ముమ్మరం చేశారు. ఎవరూ ఊహించని వ్యక్తి బరిలో ఉంటారని, సిట్టింగ్ స్థానాన్ని మళ్లీ తాము కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పెద్దలు చెబుతున్నారు

# పేదలమనే మాపై ఈ వివక్షనా..?

● మా సమస్యలను పరిష్కారం చేయకపోతే తిరగబడతాం

● రోడ్లపై ధర్నాలకు దిగుతాం ● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉండే బడుగులు కట్టే టాక్స్ లతో,మేము ఇచ్చే ఓటుతో అధికారంలో కొనసాగుతున్న నాయకులు, ప్రభుత్వాలు పేదోళ్ల స్థావరాలనే ఏకైక కారణంతో అనేక సమస్యలు ఉన్న ఖైరతాబాద్ నియోజక వర్గంలోని దత్త నగర్ బస్తీని నిర్లక్ష్యం చేయడం దారుణమని బస్తీ వాసులు ముక్తకంఠంతో నినాదించారు. అవసరమైతే రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజెప్పడానికి సైతం వెనుకాడమని తేల్చి చెప్పారు. బిసి రాజ్యాధికార సమితి హైదరాబాద్ నగరంలో వరుసగా నిర్వహిస్తున్న బస్తీబాట కార్యక్రమంలో భాగంగా 91వ డివిజన్ పరిధిలోని దత్త నగర్ లో బస్తీబాట నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాస సురేష్ గారు బస్తీ అంతా కలియతిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలోనే డ్రైనేజీ సమస్యను,మూసి నాలా నుండి బస్తీలోకి మురుగునీరు ప్రవహిస్తున్న విషయాన్ని , వీధి లైట్ల సమస్యను, శిథిలావస్థలో ఉన్న ఎల్లమ్మ గుడి సమస్యను, నీల్ల చేతిపంపు రావటం లేదని, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందటం లేదని ఆధారు, రేషను కార్డు లను సరైన పేపర్లు లేవని అర్హులైన వారికి కూడా అందటం లేదని స్థానికులు సమస్యలను దాసు సురేశ్ కు తెలియజేశారు. తదనంతరం స్థానిక డిప్యూటీ కమిషనర్ కి బస్తిబాటలో భాగంగా ఫోన్ చేసి సమస్యలను దాసు సురేష్ గారు వివరించారు. ఒకప్పుడు ముఖ్యమంత్రి స్వయంగా నివసించిన దత్త నగర్ పై అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు..అట్టడుగు బలహీన వర్గాలు నివసిస్తున్నారనే నెపంతో నిర్లక్ష్యం కొనసాగించటం సరైనది కాదని దాసు సురేష్ అన్నారు. ప్రజలు అధికారులకు సమస్యలు తెలియజేస్తేనే స్పందించడం కాకుండా ముందస్తుగా ప్రతి బస్తీలో అధికారులతో సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేయాలని, పేరుకుపోతున్న సమస్యలను పరిష్కరించాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు. సమస్యలన్నీ సత్వరమే పరిష్కారం చేస్తామని డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్ హామీ ఇచ్చారు. హైదరాబాదులోని అన్ని జోన్లు, సర్కిల్, డివిజన్లో బస్తీబాటను నిర్వహిస్తూ బస్తీ వాసుల సమస్యలు పరిష్కరిస్తూనే ఉంటామని, పేద ప్రజలు తమ సమస్యలను బాగ్ లింగంపల్లిలో బీసీ రాజ్యాధికార సమితి కార్యాలయానికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు పద్మావతి,భారత మురళీధర్ ,ప్యారసాని దుర్గేష్, మాడబోయిన రాధిక, , తాళ్ల భాగ్యలక్ష్మి,గోషికే స్వప్న , అచ్చ నాగమణి బబ్లు మరియు బస్తీ వాసులు అశ్విన్ ,డి రఘు,రాజు,చింటూ, రవి తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ ఆర్థిక వేదిక

# దావోస్

## పోటా పోటీగా తెలుగు రాష్ట్రాల సిఎంలు

## పెట్టుబడుల రాకే లక్ష్యంగా పర్యటనలు

**ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) 54వ వార్షిక సమావేశం సోమవారం దావోస్లో ప్రారంభం కానుంది. ఇందులో భారత్ సహా వివిధ దేశాలకు చెందిన 2,800 మంది నేతలు పాల్గొంటున్నారు. వీరిలో 60 మందికిపైగా ప్రభుత్వాధినేతలూ ఉంటారు. భారత్ నుంచి కేంద్ర మంత్రులు స్మృతీ ఇరానీ, అశ్వినీ వైష్ణవ్, హర్దీప్ సింగ్ పురీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్. కర్ణాటక, మహారాష్ట్ర సీఎంలు రేవంత్రెడ్డి, చంద్రబాబు నాయుడు, సిద్ధరామయ్య, ఏక్నాథ్ శిందేలు, రాష్ట్రాల మంత్రులు పలువురు, వంద మందికిపైగా సీఈవోలు పాలుపంచుకుంటున్నారు. అయిదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వాతావరణ మార్పులు, ఘర్షణలు, నకిలీ వార్తలు సహా పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, చైనా ప్రధాని లీ కియాంగ్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ తదితరులు పాలుపంచుకుంటారు. ప్రపంచ ఆర్థిక సంస్థ ప్రపంచ ఆర్థిక సలహాదారుడుగా, ప్రపంచ పెట్టుబడుల సంస్థగా గుర్తింపు పొంది పనిచేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ఎగుడుదిగుడులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహించే సదస్సులో ప్రపంచ దిగ్గజ నేతలు, ఆర్థిక నిపుణులు, రాజకీయ విశ్లేషకులు ఈ సదస్సులో పాల్గొనడం గొప్ప విశేషం. మరిన్ని వివరాలలోకి వెళితే....**




## అంతర్జాతీయ స్థాయిలో 'బ్రాండ్ ఏపీ'




ఐదేళ్లు దెబ్బతిన్న 'బ్రాండ్ ఏపీ'ని అంతర్జాతీయ స్థాయిలో పునరుద్ధరించేందుకు కూటమి సర్కారు రంగం సిద్ధం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు, దిగ్గజ కంపెనీల ప్రతినిధులు ఒకేచోట చేరే దావోస్ ఆర్థిక సదస్సును దీనికి వేదికగా మార్చుకోనుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు... ఆదివారం రాత్రి 1.30 గంటలకు ఢిల్లీ నుంచి జ్యూరిచ్కు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం బయలు దేరివెళ్లారు  ది. రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా మూడు రోజులు వరుస సమావేశాలు నిర్వహిస్తారు. ఒకే చోట పలువురు దేశాధినేతలతోపాటు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థల అధిపతులను కలిసే అవకాశం దావోస్లో లభిస్తుంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇదొక అద్భుత అవకాశం. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో ఒకేఒక్కసారి ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్నారు. అది కూడా... అయిష్టంగా, అన్యమనస్కంగానే! దీంతో... అంతర్జాతీయ యవనికపై 'బ్రాండ్ ఏపీ' గురించి ప్రచారం చేసే అవకాశమే లభించలేదు. ఇప్పుడు... చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కాగానే దావోస్ ఆర్థిక సదస్సులో ఏపీ పెవిలియన్ కొలువు తీరుతోంది. ఈ మూడు రోజుల్లో చంద్రబాబు కనీసం 30 మంది ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీ అయ్యేలా ప్రణాళిక రచించారు. ముందే ఖరారైన భేటీలతోపాటు... అప్పటికప్పుడు అవకాశాన్నిబట్టి ఇతరులతోనూ సమావేశమవుతారు.

**తొలి రోజు...** దావోస్ పర్యటనలో తొలిరోజున చంద్రబాబు స్విట్జర్లాండ్లోని భారత రాయబారితో సమావేశమ వుతారు. ఆ తర్వాత హిల్టన్ హోటల్లో పది మంది పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుపుతారు. స్విట్జర్లాండ్లోని ప్రవాసాంధ్రులతో 'మీట్ అండ్ గ్రీట్'తో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తారు. రాత్రి పలువురు పారిశ్రామిక, వాణిజ్యవేత్తలతో డిన్నర్లో పాల్గొంటారు.

**రెండో రోజు ఇలా...** దావోస్లో రెండో రోజున సీఐఐ సెషన్లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై జరిగే చర్చలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. తర్వాత సోలార్ ఇంపల్స్ కోకొకోలా, వెల్స్పన్, ఎల్జీ , క్లార్స్ బర్గ్, సిస్కో, వాల్ మార్ట్ ఇంటర్నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీ అవుతారు. యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్తో చర్చలు జరుపుతారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ నిర్వహించే 'ఎనర్జీ ట్రాన్సిషన్ వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్' అనే అంశంపై చర్చలో చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం పలు జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు మాట్లాడతారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అనుకూల విధానాలను వివరిస్తారు.

**మూడో రోజు...** దావోస్లో మూడోరోజున పలు దిగ్గజ సంస్థల అధినేతలతో చంద్రబాబు సమావేశమవుతారు. నాలుగోరోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి చేరుకుంటారు. సీఎం బృందంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్తోపాటు పరిశ్రమల శాఖ, ఈడీబీ అధికారులు ఉంటారు.

ప్రపంచ ఆర్థిక సదస్సు( వరల్డ్ ఎకనామిక్ ఫోరం) సమస్యను 1971 జనవరి 24న జర్మన్ ఇంజనీర్, ప్రముఖ ఆర్థికవేత్త స్కాబ్ స్థాపించారు. ఫోరమ్ దావోస్-క్లస్టర్స్ వార్షిక సమావేశానికి ప్రసిద్ధి చెందింది. సంవత్సరాలుగా, అనేక మంది వ్యాపార, ప్రభుత్వం, పౌర సమాజ నాయకులు హై ఆల్ప్స్కు చేరుకున్నారు, ఆనాటి ప్రధాన ప్రపంచ సమస్యలను పరిగణలోకి తీసుకున్నారు, ఈ సవాళ్లను పరిష్కరించడానికి పరిష్కారాలపై ఆలోచనలు చేశారు. అనేక గ్లోబల్ సంస్థలు దేశాల విస్తృతి లేదా వారి సమావేశాలకు హాజరయ్యే శక్తివంతమైన రాజకీయ నాయకులకు ప్రసిద్ధి చెందినప్పటికీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశం, వాస్తవానికి ప్రపంచ వ్యాప్తంగా ఫోరమ్ యొక్క అన్ని కార్యకలాపాలు, చొరవలు ప్రభుత్వం, వ్యాపారం, చురుకుగా పాల్గొనడం ద్వారా ప్రత్యేకించబడ్డాయి. పౌర సమాజ గణాంకాలు, ఫోరమ్ అత్యంత అనుభవజ్ఞులైన, అత్యంత ఆశాజనకమైన వ్యక్తులను నిమగ్నం చేస్తుంది, అందరూ సహకార, సామూహిక 'స్పిరిట్ ఆఫ్ దావోస్'లో కలిసి పనిచేస్తున్నారు. ప్రొఫెసర్ క్లాస్ స్క్వాబ్ స్విట్జర్లాండ్లోని జెనీవాలో ఉన్న లాభాపేక్ష లేని ఫౌండేషన్గా మొదట యూరోపియన్ మేనేజ్మెంట్ ఫోరమ్ అని పిలవబడే దానిని స్థాపించారు. ఇది ప్రతి జనవరిలో వార్షిక సమావేశానికి దావోస్కు యూరప్ నుండి వ్యాపార నాయకులను ప్రారంభంలో, ప్రొఫెసర్ స్క్వాబ్ యుఎస్ మేనేజ్మెంట్ పద్ధతులతో యూరోపియన్ సంస్థలు ఎలా చేరుకోవాలనే దానిపై సమావేశాలను కేంద్రీకరించారు. అతను 'స్టేక్హోల్డర్' మేనేజ్మెంట్ విధానాన్ని అభివృద్ధి చేసి, ప్రోత్సహించాడు, ఇది నిర్వాహకులు అన్ని ఆసక్తులను పరిగణనలోకి తీసుకుని కార్పొరేట్ విజయంపై ఆధారపడింది: కేవలం వాటాదారులు, క్లయింట్లు , కస్టమర్లు మాత్రమే కాదు, ప్రభుత్వంతో సహా వారు పనిచేసే ఉద్యోగులు , సంఘాలు. మైలురాళ్లు' సాధించడం వల్ల ప్రపంచ ఆర్థిక వేదికగా మారే దాని గురించి ప్రొఫెసర్ ష్వాబ్ దృష్టి క్రమంగా పెరిగింది. 1973లో జరిగిన సంఘటనలు, అవి బ్రెట్టన్ వుడ్స్ స్థిర మారకపు రేటు యంత్రాంగం పతనం అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం, వార్షిక సమావేశం నిర్వహణ నుండి ఆర్థిక , సామాజిక సమస్యలపై దృష్టిని విస్తరించింది. జనవరి 1974లో తొలిసారిగా రాజకీయ నేతలను దావోస్కు ఆహ్వానించారు.





**1,000 ప్రముఖ కంపెనీలకు' సభ్యత్వం**

రెండు సంవత్సరాల తరువాత, సంస్థ 'ప్రపంచంలోని 1,000 ప్రముఖ కంపెనీలకు' సభ్యత్వం యొక్క విధానాన్ని ప్రవేశపెట్టింది. యూరోపియన్ మేనేజ్మెంట్ ఫోరమ్ చైనాలో ఆర్థిక సంస్కరణ విధానాలను ప్రోత్సహించడం ద్వారా చైనా ఆర్థిక అభివృద్ధి కమీషన్లతో భాగస్వామ్యాన్ని ప్రారంభించిన మొదటి ప్రభుత్వేతర సంస్థ. ప్రపంచవ్యాప్తంగా ప్రాంతీయ సమావేశాలు కూడా సంవత్సరం కార్యకలాపాలకు జోడించబడ్డాయి, అయితే 1979లో గ్లోబల్ కాంపిటీటివ్నెస్ రిపోర్ట్ యొక్క ప్రచురణ సంస్థ నాలెడ్జ్ హబ్గా కూడా విస్తరించింది. 1987లో, యూరోపియన్ మేనేజ్మెంట్ ఫోరమ్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్గా మారింది మరియు సంభాషణకు వేదికను అందించడానికి దాని దృష్టిని విస్తృతం చేయడానికి ప్రయత్నించింది. ఈ సమయంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశ మైలురాళ్లలో 1988లో గ్రీస్ మరియు టర్కీ సంతకం చేసిన దావోస్ డిక్లరేషన్ను కలిగి ఉంది, ఇది యుద్ధం అంచుల నుండి వెనక్కి తిరిగింది, 1989లో ఉత్తర , దక్షిణ కొరియాలు దావోస్లో తమ మొదటి మంత్రివర్గ స్థాయి సమావేశాలను నిర్వహించాయి. అదే సమావేశంలో, తూర్పు జర్మనీ ప్రధాన మంత్రి హన్స్ మోడ్రో , జర్మన్ ఛాన్సలర్ హెల్ముట్ కోల్ జర్మన్ పునరేకీకరణ గురించి చర్చించారు. 1992లో, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు డి క్లెర్క్ నెల్సన్ మండేలా చీఫ్ మాంగోసుతు బుథెలెజీని వార్షిక సమావేశంలో కలుసుకున్నారు, దక్షిణాఫ్రికా వెలుపల వారి మొదటి ఉమ్మడి ప్రదర్శన మరియు దేశ రాజకీయ పరివర్తనలో ఒక మైలురాయి.

**భారత్ లాంజ్ లో**: ఈ దఫా డబ్ల్యూఈఎఫ్లో భారత్కు చెందిన దాదాపు డజను లాంజ్లు, పెవిలియన్లు ఏర్పాటయ్యాయి. ఇందులో తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రాలకు సంబంధించినవి ఉన్నాయి. భారతీయ టీ, కాఫీ, సమోసాలు, కచోరీలను సదస్సు ప్రతినిధులు ఆస్వాదించొచ్చు.

**ఎన్ఎస్ఏల భేటీ..:** డబ్ల్యూఈఎఫ్ సదస్సు లాంఛనంగా ప్రారంభం కావడానికి ముందు 90 దేశాల జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ)లు సమావేశమయ్యారు. ఉక్రెయిన్కు సంబంధించిన శాంతి ప్రణాళికపై చర్చించారు. ఉక్రెయిన్లో శాంతి నెలకొనాలని భారత్ సహా పలు దేశాలు ఈ సందర్భంగా ఆకాంక్షించాయి.

## ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ క్యాంపెయిన్



దావోస్లో జరుగుతున్న ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటేలా రూపొందించిన ఈ వేదిక సదస్సుకు హాజరైన వారిని ఆకర్షిస్తోంది. చారిత్రక చార్మినార్ కట్టడం, బతుకమ్మ, బోనాల పండుగలు, చేర్యాల పెయింటింగ్, పోచంపల్లి ఇక్కత్ చీరలు, టీ హబ్, స్కైరూట్ ఏరోస్పేస్ ఇలా విభిన్న అంశాల మేళవింపుతో తయారు చేసిన 'వాల్ డిజైనింగ్' ఈ పెవిలియన్కు ప్రత్యే ఆకర్షణగా నిలిచాయి. భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు, 'మీ కోసమే తెలంగాణ' అంటూ సీఎం రేవంత్రెడ్డి హోర్డింగ్ ప్రపంచ దిగ్గజ కంపెనీలను ఆకట్టుకునేలా ఉంది. ఈక్రమంలోనే  ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిగా తెలంగాణ ప్రభుత్వం ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ క్యాంపెయిన్ విజయవంతంగా ప్రారంభించింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ సదస్సులో పాలు పంచుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబుతో కలిసి ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో కీలక సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఐటీ, జీవ వైద్య శాస్త్ర రంగానికి ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందిన తెలంగాణ బలాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు, భారీ పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంతో తెలంగాణ ప్రతినిధి బృందం తొలి రోజునే పలువురు ప్రముఖులతో కీలక చర్చలు జరిపింది. దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సోమవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బోర్గ్ బ్రెండెతో సమావేశమయ్యారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం చీఫ్తో పాటు నిర్వాహకులు, ఇతర ప్రముఖులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో పాటు తమ ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. ప్రభుత్వాలతో పాటు, పారిశ్రామికవేత్తలు, వ్యాపార వాణిజ్య వాటాదారులు కలిసికట్టుగా పని చేస్తే ప్రజలను సంపన్నులవుతారని, సుస్థిరమైన అభివృద్ధితో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడితే ప్రజలు మరింత ఆనందంగా ఉంటారనే దృక్కోణంలో చర్చలు జరిపారు. అనంతరం ఇథియోఫియా డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెమెక్ హసెంటో తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంచుకున్న రూట్ మ్యాప్పై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు తెలంగాణ ప్రతినిధి బృందం నేషనల్ అసోషియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ (%చీూూజూవీ%) ప్రెసిడెంట్ దేబ్జానీ ఘోష్తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్కిల్ డెవెలప్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించటం, అందుకోసం అనుసరించే భవిష్యత్తు మార్గాలపై చర్చించారు. ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులు చదువుతున్నయువతకు స్కిల్ డెవెలప్మెంట్, ప్లేస్మెంట్ కమిట్మెంట్, విలువైన ఉద్యోగాల కల్పనకు సాయం అందించే అంశాలపై సంప్రదింపులు జరిపారు. స్విట్జర్లాండ్ లోని దావోస్లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 54వ వార్షిక సదస్సు జరుగుతోంది. మూడు రోజుల పాటు ఈ సదస్సు జరుగనుంది. 2015లో ఫోరం అధికారిక అంతర్జాతీయ సంస్థగా గుర్తింపు పొందింది. ఇది ఇప్పుడు ప్రపంచ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించే సంస్థగా కొనసాగుతుంది.



# 11,000 వేల పరుగుల మార్క్

● ఒకేసారి ఇద్దరు స్టార్ క్రికెటర్స్ సూపర్ రికార్డ్

టీ20ల్లో బ్యాటర్లు పరుగుల వరద పారిస్తుంటారన్న సంగతి తెలిసిందే. బ్యాట్ పడితే బంతిని ధనాధన్ బాదుతూ రన్ మెషీన్ లా పరిగెడుతుంటారు. అయితే తాజాగా సౌతాఫ్రికా మిడిలార్డర్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ టీ20ల్లో అదిరే రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. ఈ టీ20 ఫార్మాట్ లో 11 వేల పరుగులు పూర్తి చేసుకున్న తొలి దక్షిణాఫ్రికా ప్లేయర్ గా ఘనత సాధించాడు. సౌతాఫ్రికా టీ20 లీగ్-2025లో భాగంగా ప్రిటోరియా క్యాపిటల్స్ - పార్ల్ రాయల్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఈ ఘనత సాధించాడు. ఈ పోరులో 213 పరుగుల లక్ష్య ఛేదనలో 24 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు బాదిన మిల్లర్ 48 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో మిల్లర్ తన మొత్తం టీ20 కెరీర్‌లో 468 ఇన్నింగ్స్‌లు ఆడి 11,046 పరుగులు టచ్ చేశాడు.

**గంటల వ్యవధిలోనే మరో ప్లేయర్ :** మిల్లర్ 11 వేల టీ20 రన్స్ క్లబ్‌లో చేరిన కాసేపటికే మరో దక్షిణాఫ్రికా ప్లేయర్ కూడా ఈ మార్క్ ను టచ్ చేశాడు. దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ కూడా ఈ సౌతాఫ్రికా టీ20 లీగ్‌లోనే 11 వేల పరుగుల ఫీట్ ను అందుకున్నాడు. ఎంఐ కేప్‌టౌన్‌తో జరిగిన మ్యాచ్‌లో డుప్లెసిస్ ఈ ఘనతను సాధించాడు. మొత్తంగా కెరీర్ లో 376 ఇన్నింగ్స్‌లు ఆడిన డుప్లెసిస్ 11,042 పరుగులు ఖాతాలో వేసుకున్నాడు.



# బౌలర్లు భళా..



● అండర్-19 టీ20 ప్రపంచ కప్‌లో
● టీమిండియా శుభారంభం

అండర్-19 టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత అమ్మాయిలు శుభారంభం చేశారు. తొలి మ్యాచ్‌లోనే అద్భుత ప్రదర్శనతో అదరగొట్టారు. తాజాగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్ లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించారు. ఈ పోరులో మొదట టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్.. భారత బౌలర్ల దెబ్బకు 13.2 ఓవర్లలోకే చేప చుట్టేశారు. 44 పరుగులు మాత్రమే చేసి కుప్ప కూలారు. విండీస్ బ్యాటర్లలో అసబి క్యాలెండర్ (20 బంతుల్లో 1 ఫోర్ సాయంతో 12), కెనికా కాసర్ (29 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్ సాయంతో 15 పరుగులు) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. సమరా రామ్ నాథ్, అమృత రామ్ తహాల్ సహ ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. టీమ్ఇండియా బౌలర్లలో పరుణికా సిసోదియా 3 వికెట్లు తీయగా.. జోషిత 2, ఆయుషి శుక్లా 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఈ స్వల్ప లక్ష్యాన్ని మన అమ్మాయిలు 4.2 ఓవర్లలోనే ఊదేశారు. ఒక వికెట్ కోల్పోయి సునాయసంగా ఛేదించారు. తెలుగమ్మాయి గొంగడి త్రిష (2 బంతుల్లో 4, 1 ఫోర్ ) నిరాశ పరిచింది. ఆ తర్వాత కమిలిని (13 బంతుల్లో 16లి.. 3 ఫోర్లు ), సానికా చాల్కే (11 బంతుల్లో 18లి.. 3 ఫోర్లు) పరుగులు సాధించారు. జోషితా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దక్కించుకుంది.



**భారత అమ్మాయిల జట్టు :** గొంగడి త్రిష, జి కమలిని (వికెట్ కీపర్), సానికా చాల్కే, నికి ప్రసాద్ (కెప్టెన్), భావికా అహిరే, మిథిలా వినోద్, ఆయుషి శుక్లా, జోషిత, పరుణికా సిసోడియా, షబ్నమ్ షకీల్, సోనమ్ యాదవ్

**వెస్టిండీస్ జట్టు :** భారత్ వేదికగా మరో మెగా టోర్నీ షురూ - భారత జట్టుకు కోచ్‌గా తెలుగోడు"భారత్ వేదికగా మరో మెగా టోర్నీ షురూ - భారత జట్టుకు కోచ్‌గా తెలుగోడు" అసబి క్యాలెండర్, సమారా రామ్‌నాథ్ (కెప్టెన్), నైజాని కంబర్‌బ్యాచ్, జహజారా క్లాక్స్‌టన్, బ్రియానా హరిచరణ్, కెనికా కాసర్, అబిగైల్ బ్రైస్, క్రిస్టెన్ సదర్లాండ్ (వికెట్ కీపర్), అమృతా రామ్‌తహల్, అమియా గిల్బర్ట్, సెలీనా రాస్.



## ఖోఖో ప్రపంచకప్..
# రఫ్ఫాడించిన భారత జట్లు

ఖోఖో ప్రపంచ కప్ తొలి ఎడిషన్ లోనే ఆతిథ్య భారత్ అదరి ప్రదర్శన చేస్తోంది. గ్రామీణ క్రీడల్లో తమకు తిరుగులేదని నిరూపిస్తూ... ఈ మెగాటోర్నీలో భారత పురుషుల, మహిళల జట్లు ఫైనల్ కు దూసుకెళ్లాయి. టైటిల్ ను ముద్దాడేందుకు అడుగు దూరంలో నిలిచాయి. ఈ ఖోఖో వరల్డ్ కప్ లో భాగంగా తాజాగా జరిగిన వేర్వేరు సెమీ ఫైనల్ మ్యాచుల్లో భారత మెన్స్, ఉమెన్స్ టీమ్ అదిరే ప్రదర్శన చేశాయి. ఆఖరి వరకు హోరాహోరీగా, ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో మన ప్లేయర్లు అద్భుతంగా ఆడారు. పురుషుల సెమీస్‌లో భారత్ జట్టు 62-42తో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. భారత అమ్మాయిల జట్టు 66-16తో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. పురుషుల విభాగం సెమీస్‌లో భారత జట్టు ఒక దశలో 28-42తో వెనుకబడింది. అయినా ఆ తర్వాత గొప్పగా పుంజుకుని విజయాన్ని దక్కించుకుంది. ఇంకో సెమీస్‌లో నేపాల్ 72-20తో ఇరాన్‌పై గెలిచింది. దీంతో ఫైనల్లో నేపాల్‌తో భారత్ తలపడనుంది. మహిళల విభాగం సెమీస్ లో భారత జట్టు ఆరంభం నుంచి దూకుడుగా ఆడి 38-16తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత కూడా అదే జోరును కొనసాగించి ఘన విజయాన్ని ఖాతాలో వేసుకుంది. జట్టు విజయంలో నిర్మలా భాటి, నాజియా, వైష్ణవి, నస్రీన్ షేక్, బిలార్ దేవి కీలకంగా వ్యవహరించారు. మరో సెమీస్‌లో నేపాల్ 89-18 తేడాతో ఉగాండాను చిత్తు చేసింది. దీంతో తుది పోరులో నేపాల్‌తో భారత్ ఢీ కొట్టబోతుంది.

## లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు
# కొత్త కెప్టెన్‌గా రిషబ్ పంత్?

ప్రస్తుతం ఐపీఎల్ 2025 లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కొత్త కెప్టెన్ ఎవరనే అంశంపై క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఎందుకంటే ఆ జట్టు మరో రోజులో తమ కొత్త సారథిని ఎంపిక చేసి అధికారికంగా ప్రకటించనుంది. అయితే తమ నూతన కెప్టెన్ గా రిటైన్ చేసుకున్న నికోలస్ పూరన్‌ను ఎంపిక చేస్తారా, అత్యధిక ధర పెట్టి కొనుగోలు చేసిన పంత్ వైపు మొగ్గు చూపుతారా అని అందరూ ఉత్సుకతతో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్త కెప్టెన్ కు సంబంధించిన వివరాలు లీక్ అయిపోయాయి. అందరూ ఊహించినట్టుగానే టీమిండియా స్టార్ ప్లేయర్ రిషబ్ పంత్ కే ఆ బంపర్ ఆఫర్ వచ్చినట్లు తెలిసింది. ఐపీఎల్ 2025లో లఖ్‌నవూకు అతడే కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం అందింది. ఇప్పటికే కెప్టెన్‌గా నియామకం చేసినట్లు కథనాలు వస్తున్నాయి. ఈ మేరకు లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకా నిర్ణయం తీసుకున్నారని ఇంగ్లీష్ మీడియాలో కథనాలు కనిపిస్తున్నాయి. ఐపీఎల్ మెగా వేలంలో రిషబ్ పంత్ (రూ.27 కోట్లు) మెగా లీగ్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా నిలిచిన సంగతి తెలిసిందే. దీంతో పంత్ కే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం మొదటి నుంచి క్రికెట్ వర్గాల్లో ఉంది. కాకపోతే ఇదే సమయంలో పంత్‌కు పూరన్ గట్టి పోటీ నిస్తాడని కూడా అంతా అనుకున్నారు. ఇంకా ఆస్ట్రేలియా టీ20 జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్, సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ ఐడెన్ మార్‌క్రమ్ పేర్లు కూడా ఎల్ఎస్జీ కెప్టెన్సీ రేసులో వినిపించాయి. కానీ ఫైనల్ గా కెప్టెన్సీ విషయంలో స్వదేశీ ప్లేయర్ పంత్ వైపే మొగ్గు చూపినట్లు తెలిసింది. ఇకపోతే పంత్ 2016లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి దిల్లీ క్యాపిటల్స్ కు ప్రాతినిధ్యం వహించాడు. 110 మ్యాచులు ఆడి 35.31 యావరేజ్ తో 3,284 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ, 18 అర్థ శతకాలు ఉన్నాయి. 2021లో కెప్టెన్ గానూ ఎంపికయ్యాడు. అదే సీజన్ లో తన జట్టును ప్లే ఆఫ్స్ కు తీసుకెళ్లాడు. 2022, 2024 సీజన్ లోనూ కెప్టెన్ గానే వ్యవహరించాడు. ఇక ఇప్పుడు ఐపీఎల్ 2025 మెగా వేలంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పంత్ ను అత్యధిక ధరకు కొనుగోలు చేసింది. లఖ్‌నవూ జట్టు ఐపీఎల్ 2025 వేలానికి ముందు నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్ తో పాటు అన్ క్యాప్డ్ స్టార్స్ మోషిన్ ఖాన్, ఆయుష్ బదోనీని రిటైన్ చేసుకుంది. గత సీజన్ లో 14 మ్యాచుల్లో ఏడింటిలో విజయం సాధించి 14 పాయింట్లతో ఏడో స్థానంలో సరిపెట్టుకుంది.



**లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు ఇదే :** బ్యాటర్స్ : మర్ క్రమ్, డేవిడ్ మిల్లర్, ఆయుశ్ బడోని (రిటైన్), హిమ్మత్ సింగ్, మాథ్యూ బ్రీట్జ్కే. వికెట్ కీపర్లు: రిషబ్ పంత్, నికోలస్ పూరన్ (రిటైన్), ఆర్యన్ జుయల్.

# జోరు మీదున్న ఇగా స్వైటెక్

● ముగిసిన శ్రీరామ్ బాలాజీ పోరు



ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో స్వైటెక్ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. తాజాగా జరిగిన మహిళల సింగిల్స్ మూడో రౌండ్లో రెండోసీడ్, పోలెండ్ స్టార్ స్వైటెక్ 6-1, 6-0 తేడాతో ఎమ్మా రదుకాను (బ్రిటన్)ను ఓడించింది. తొలి సెట్ నుంచే దూకుడుగా ఆడిన ఈ భామ.. రెండో సెట్లో మరింత జోరు పెరిగింది. ఈ క్రమంలో స్వైటెక్ 2 ఏస్‌లతో పాటు 24 విన్నర్లు కొట్టింది. రదుకా.. 4 డబుల్‌ఫాల్ట్స్, 22 అనవసర తప్పిదాలతో ఓటమి చెందింది.

**వీరు కూడా ప్రీ క్వార్టర్స్‌కు :** స్వితోలినా (ఉక్రెయిన్) 2-6, 6-4, 6-0 తేడాతో నాలుగో సీడ్ జేస్మిన్ పొలిని (ఇటలీ)కి షాక్ ఇచ్చింది. గంటా 46 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్ లో స్వితోలినా 7 ఏస్‌లతో పాటు 34 విన్నర్లు కొట్టింది. ఇంకా రిబకినా (కజకిస్థాన్), ఎమ్మా నవారో (అమెరికా), కుద్రెమెత్సొవా (రష్యా), కసత్కినా (రష్యా), లీస్ (జర్మనీ) కూడా ప్రిక్వార్టర్స్ కు అర్హత సాధించారు.

**పురుషుల సింగిల్స్‌లో సినర్ జోరు :** పురుషుల సింగిల్స్‌లో టైటిల్ ఫేవరెట్ యానెక్ సినర్ (ఇటలీ) కూడా ప్రిక్వార్టర్స్ చేరాడు. మూడో రౌండ్లో 6-3, 6-4, 6-2తో గిరాన్ (అమెరికా)ను ఓడించాడు. ఈ క్రమంలోనే ఎనిమిది ఏస్‌లు కొట్టాడు. అమెరికా క్వాలిఫయర్ లియార్నర్ థియన్ ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. సొనెగో (ఇటలీ), డిమినార్ (ఆస్ట్రేలియా), షెల్టన్ (అమెరికా), మికెల్సన్ (అమెరికా) కూడా మూడో రౌండ్ లో గెలిచారు. అయితే నాలుగో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)కు మాత్రం ఓడిపోయాడు.

**బాలాజీ జోడీ ఇంటికి :** పురుషుల డబుల్స్‌లో శ్రీరామ్ బాలాజీ ఇంటిముఖం పట్టాడు. రెండో రౌండ్లో బాలాజీ-మిగ్యుల్ రేయస్ (మెక్సికో) ద్వయం 6-7 (1-7), 6-4, 3-6 తేడాతో బోర్జెస్-కబ్రాల్ (పోర్చుగీస్)పై ఓడిపోయింది. ఈ మ్యాచ్ లో మూడు డబుల్‌ఫాల్ట్స్, ఐదు అనవసర తప్పిదాలతో బాలాజీ ద్వయం ఓటమిని మూటగట్టుకుంది.




# సంజూ శాంసన్ ప్రవర్తనపై జయేశ్ జార్జ్ విమర్శలు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసిన జట్టులో పంత్ ను ఎంపిక చేసిన సెలక్టర్లు.. టీమిండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్ కు చోటు కల్పించకపోవడం క్రికెట్ ప్రియుల్ని ఆశ్చర్యానికి గురి చేసింది. వైట్ బాల్ క్రికెట్ లో సంజూ రీసెంట్ ఫామ్ చూస్తే, అతడిని కచ్చితంగా ఎంపిక చేస్తారనే అంతా అనుకున్నారు. కానీ అతడిని సెలెక్ట్ చేయకపోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే సంజు రీసెంట్ గా విజయ్ హజారే ట్రోఫీ ఆడకపోవడం వల్లే, జట్టు నుంచి తప్పించారనే వాదనలు మీడియాలో కనిపిస్తున్నాయి. టీమిండియాకు ఆడాలనుకునే ఆటగాళ్లు.. దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా ఆడాల్సిందేనన్న నిబంధనను తీసుకొచ్చింది బీసీసీఐ. కానీ సంజూ శాంసన్ మాత్రం విజయ్ హాజారే ట్రోఫీలో ఆడలేదు. ఈ కారణంగానే అతడిని ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు నుంచి తప్పించినట్టుగా ప్రచారం సాగుతోంది. ఇదే విషయాన్ని ఓ విలేకరి ప్రశ్నించగా.. దానికి కేరళ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయేశ్ జార్జ్, సంజూ శాంసన్ ప్రవర్తనపై విమర్శలు గుప్పించారు. అతడు క్రమశిక్షణగా వ్యవహరించలేదంటూ ఆరోపణలు చేశారు. “సంజూ శాంసన్ విజయ్ హజారే ట్రోఫీకి దూరమవడం వల్లే అతడిని జట్టులోకి తీసుకోలేదని నేను కచ్చితంగా చెప్పలేను. జట్టు సన్నాహక క్యాంప్ కు అందుబాటులో ఉండటం లేదని అతడే సందేశం పంపాడు. అది కూడా వన్ లైన్ టెక్ట్స్ పంపాడు. ఎటువంటి కారణాన్ని కూడా వివరించలేదు. నిజానికి అతడు మా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తాడని మేం భావించాం. ఇక అందుకే మేం అతడి పేరు లేకుండానే జట్టును ప్రకటించాల్సి వచ్చింది. కానీ ఆ తర్వాత సెలక్షన్ కు అందుబాటులో ఉంటున్నట్లు మెసేజ్ చేశాడు. సంజూ శాంసన్ లేదా ఇతర ఏ ప్లేయర్ అయినా, కేసీఏకు అంటూ ఓ పాలసీ ఉంటుంది. గౌరవంగా వ్యవహరించాలి. జట్టులోకి రావడానికి సంజూకు క్యాంప్ అవసరం లేదు. అతడు తనకు నచ్చినప్పుడు మాత్రం వచ్చి కేరళ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడా?. సంజూ జాతీయ జట్టులోకి ఎలా వెళ్లాడు.. అది కేసీఏ ద్వారా మాత్రమే.” అని పేర్కొన్నారు.

## టెన్నిస్ ప్లేయర్ డానిల్ మెద్వెదెవ్‌కు ఫైన్

● రూ.40 లక్షలు జరిమానా



ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 బరిలోకి రష్యాకు చెందిన టెన్నిస్ ఆటగాడు డానిల్ మెద్వెదెవ్‌కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఓటమి బాధతో టోర్నీ నుంచి నిష్క్రమించిన అతడికి టోర్నీ నిర్వాహకులు జరిమానా విధించారు. టోర్నీలో క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించినందుకు గానూ ఈ ఫైన్ విధించారు. తొలి రౌండ్‌లో డానిల్ మెద్వెదెవ్.. 418 ర్యాంక్ కసిడిట్ సామ్రెజ్ పై విజయం సాధించాడు. ఆ సమయంలో గెలుపు ఉత్సాహంతో అతడు తన రాకెట్ తో పలుసార్లు నెట్ కెమెరాను బాది దాన్ని నాశనం చేశాడు. దీంతో అతడికి క్రమశిక్షణ చర్యల కింద 10 వేల డాలర్లు ఫైన్ వేశారు నిర్వాహకులు. మరోసారి అలా వ్యవహరించకూడదని హెచ్చరించారు. అయినా అతడి తీరు మారలేదు. రెండో మ్యాచ్ లోనూ అలానే ప్రవర్తించాడు. రెండో రౌండ్ లో మరీ దారుణంగా 19 ఏళ్ల అమెరికా కుర్రాడు క్వాలిఫయర్ లెర్నర్ టీన్ పై ఓటమి చెందాడు. 6-3, 7-6 (4), 6-7 (10), 1-6, 7-6 (7) తేడాతో ఓడిపోయాడు. దీంతో ఫ్రస్టేషన్ కు గురైన టీన్.. తన రాకెట్ ను నేలకేసి బాదాడు. బంతిని కూడా బ్యాక్ వాల్ కేసి బాదాడు. తన రాకెట్ బ్యాగ్ ను కూడా విసిరేశాడు. మరోసారి కెమెరాపై కూడా బాదుతూ విరుచుపడ్డాడు. అలా తన అసంతృప్తి ప్రవర్తన తీరుతో ఇష్టమొచ్చినట్లు బిహేవ్ చేశాడు.

దీంతో అతడిపై మరో క్రమశిక్షణ చర్యలు తీసుకున్న నిర్వాహకులు అతడికి ఏకంగా 66 వేల డాలర్ల జరిమానా విధించారు. అలా మొత్తంగా రెండో రౌండ్లలో కలిపి మొత్తం 76 వేల డాలర్ల ఫైన్ విధిస్తున్నట్లు తాజాగా ఆస్ట్రేలియన్ ఓపెన్ నిర్వాహకులు ప్రకటించారు. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.40 లక్షలు. గతేడాదితో పాటు 2021, 2022లోనూ మెల్‌బోర్న్ పార్క్ ఫైనల్ లో భంగపడిన మెద్వెదెవ్(రష్యా) ఈసారి ఎలాగైనా టైటిల్ దక్కించుకోవాలన్న పట్టుదలతో బరిలో దిగాడు. కానీ మళ్లీ అతడికి నిరాశే ఎదురైంది.

# రోహిత్ శర్మ, అజిత్ అగార్కర్ పర్సనల్ చాట్ లీక్?

కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మధ్య జరిగిన వ్యక్తిగత సంభాషణ లీకైంది. ఇందులో భారత క్రికెటర్ల కుటుంబ సభ్యుల ప్రయాణాలపై బీసీసీఐ విధించిన ఆంక్షల గురించి ఉంది. ప్రస్తుతం వీరిద్దరి పర్సనల్ కన్వర్జేషన్ కు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఆ వీడియోలో వారిద్దరూ ఇంకా ఏం మాట్లాడుకున్నారంటే? తాజాగా జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సమావేశం ప్రారంభానికి ముందే రోహిత్-అగార్కర్ బీసీసీఐ విధించిన కొత్త నియమాల గురించి చర్చించుకున్నారు. కానీ ఆ సమయంలో మైక్ ఆన్‌లో ఉండడం వల్ల వారి సంభాషణకు సంబంధించి ఆడియో రికార్డు అయింది. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ.. “అబ్ మేరే కో సెక్రటరీ కే సాత్ ఏక్ ఢేడ్ ఘంటా బైట్నా పడేగా. ఫ్యామిలీ - వామిలీ కా డిస్కస్ కర్నే కే లియే, యే సబ్ మేర్ కో బోల్ రహే హై (ఫ్యామిలీల గురించి మాట్లాడేందుకు నేను మరో గంటన్నార పాటు సెక్రటరీతో కూర్చోవాలి. క్రికెటర్లందరూ నన్నేఅడుగుతున్నారు.)” అని అన్నాడు. కాగా, బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు విఫలమైన నేపథ్యంలో భారత క్రికెట్లో ప్రక్షాళన కోసం బీసీసీఐ 10 అంశాలతో నియమావళి రూపొందించిందని జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. కానీ ఆ నియమావళికి సంబంధించిన కొన్ని వివరాలు బయటకు వచ్చాయి. అందులోనే క్రికెటర్ల కుటంబ సభ్యుల ప్రయాణాల గురించి కూడా ఉంది. సుదీర్ఘ కాలం సాగే పర్యటనలో ప్లేయర్స్ తో వారి కుటుంబ సభ్యులు కేవలం 14 రోజులు మాత్రమే ఉండాలని ఈ నిబంధనల్లో బీసీసీఐ పేర్కొందట. ఏదేమైనా ఇప్పుడీ విషయం గురించి రోహిత్ అధికారికంగా చెప్పకపోయినా అక్కడి మైక్రోఫోన్‌లో రికార్డైంది.





# స్పిన్నర్ల మ్యాజిక్..

● 127 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘన విజయం

వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్థాన్ 127 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ నిర్దేశించిన 251 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక విండీస్ జట్టు చేతులెత్తేసింది. పాక్ స్పిన్నర్లు సాజిద్ ఖాన్ 5, అబ్రార్ అహ్మద్ 4 చెలరేగడంతో సెకెండ్ ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు 123 పరుగులకే ఆలౌట్ అయింది. తమ జట్టు వెస్టిండీస్ ను గెలిపించుకునేందుకు అలిక్ అథనాజ్ (55) ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. టెవిన్ ఇమ్లాచ్ (14), మికైల్ లూయిస్ (13), క్రెయిగ్ బ్రాత్‌వైట్ (12), కెవిన్ సింక్లెయిర్ (10) నామమాత్రపు స్కోర్లు చేసారు. జస్టిన్ గ్రీవ్స్ 9, కీసీ కార్తీ 6, కవెమ్ హాడ్జ్, మోటీ, వార్రికన్ విఫలమయ్యారు. వెస్టిండీస్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జోమెల్ వార్రికన్ 7 వికెట్లు పడగొట్టి రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ ను గట్టిగా దెబ్బ కొట్టాడు. దీంతో పాక్ జట్టు 157 పరుగులకే కుప్పకూలింది. పాక్ ఇన్నింగ్స్‌లో షాన్ మసూద్ (52) మినహా.. మహ్మద్ హురైరా 29, కమ్రాన్ గులామ్ 27, సల్మాన్ అఘా 14, నౌమన్ అలీ 9, సాజిద్ ఖాన్ 5, బాబర్ ఆజమ్ 5, సౌద్ షకీల్ 2, మహ్మద్ రిజ్వాన్ 2, అంతా విఫలమయ్యారు.

**పాక్ స్పిన్నర్ల మ్యాజిక్ :** అంతకుముందు విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 137 పరుగులకే ఆలౌట్ అయింది. నౌమన్ అలీ 5, సాజిద్ ఖాన్ 4, అబ్రార్ అహ్మద్ 1 వికెట్లు తీయడంతో విండీస్ బ్యాటర్లు రాణించలేకపోయారు. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌లో వార్రికన్ (31 నాటౌట్), జేడన్ సీల్స్ (22) మాత్రమే నామమాత్రంగా ఆడారు.

మిగతా అందరూ చేతులెత్తేశారు. పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 230 పరుగులకు ఆలౌట్ అయింది. సౌద్ షకీల్ (84), మహ్మద్ రిజ్వాన్ (71) హాఫ్ సెంచరీలతో మెరిశారు. మిగతా వారిలో సాజిద్ ఖాన్ 18, షాన్ మసూద్ 11 కనీస పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో వార్రికన్, జేడన్ సీల్స్ తలో మూడు వికెట్లు తీశారు. కెవిన్ సింక్లెయిర్ 2, మోటీ ఓ వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో పాక్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో టెస్ట్ జనవరి 25న ప్రారంభం కానుంది.

## మను భాకర్ ఇంట
# తీవ్ర విషాదం



భారత స్టార్ షూటర్ మను భాకర్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆమె అమ్మమ్మ, మేనమామ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. హరియాణాలోని చర్?ఖీ దాదరీలో ఈ ఘటన చోటు చేసుకుంది. మను భాకర్ అమ్మమ్మ, మేనమామ ప్రయాణిస్తోన్న బైక్ ను ఓ కారు ఢీ కొట్టడం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు సమాచారం అందింది. ప్రస్తుతానికి కారు నడిపిన డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. వెంటనే విషయం తెలుసుకున్న పోలీసులు.. ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మను భాకర్ అమ్మమ్మ, మేనమామ డెడ్ బాడీలను పోస్ట్ మార్టమ్ కోసం సివిల్ హాస్పిటల్ కు తరలించారు. “మాకు కారు, బైక్ ఢీ కొన్నాయి అని యాక్సిడెంట్ గురించి తెలియగానే ఘటన స్థలానికి వెళ్లాం. స్కూటీ మీద ప్రయాణించిన ఇద్దరు చనిపోయారు. అయిత ఘటనా స్థలంలో కార్ డ్రైవర్ లేడు. అతడు పరారీలో ఉన్నాడు” అని ఓ పోలీస్ అధికారి తెలిపారు. ఒకే ఒలింపిక్స్‌లో భారత్‌కు రెండు మెడల్స్ సాధించిన షూటర్ మను బాకర్ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె ప్రతిష్టాత్మక మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాన్ని అందుకుంది.

**ఫిర్యాదు చేసిన మను భాకర్ :** పారిస్ ఒలింపిక్స్‌లో విజేతలకు ఇచ్చిన మెడల్స్ నాసిరకంగా ఉన్నాయంటూ అథ్లెట్ల నుంచి ఫిర్యాదులు వస్తోన్న సంగతి తెలిసిందే. రీసెంట్ గానే మను భాకర్ కూడా తన పతకంపైనున్న పూత తొలగిపోతోందని కంప్లైంట్ ఇచ్చింది. ఈ ఫిర్యాదులపై ఇప్పటికే స్పందించిన ఐఓసీ, త్వరలోనే వాటి స్థానంలో కొత్తవి అందిస్తామని ప్రకటించింది.

సూర్య
suryachitramagazine@gmail.com
హైదరాబాద్
సోమవారం
20 జనవరి 2025



# సూర్య సినిమా



వాల్ పోస్టర్ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు పొందే చిత్రాలను నిర్మించడంలో విశేషంగా పేరు తెచ్చుకుంది. నాని ప్రెజెంటర్‌గా ఉన్న ఈ బ్యానర్ ప్రతి కొత్త ప్రాజెక్ట్‌తోనూ ఆకట్టుకుంటుంది. కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన వారి లేటెస్ట్ ఎక్సయిటింగ్ మూవీ 'కోర్ట్ - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి లీడ్ రోల్ నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌తో సంచలనం సృష్టించింది. ఈ చిత్రాన్ని శాంతి తిపిర్నేని నిర్మించగా, దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రియదర్శి న్యాయవాదిగా, కేసు ఫైల్ పట్టుకుని, ఆలోచనలతో కూడిన వ్యక్తిగా కనిపించాడు. హర్ష్ రోషన్, శ్రీదేవి కూడా పోస్టర్‌లో కనిపిస్తున్నారు, ఇది కథ అంతటా జరిగే ఎమోషన్‌ని చూస్తోంది. ఈ మూడు కీలక పాత్రల చుట్టూ తిరిగే

## 'కోర్ట్ - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ఫస్ట్ లుక్

ఉత్కంఠభరితమైన డ్రామాని పోస్టర్ ప్రజెంట్ చేసింది. మోషన్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా ఉంది, ప్రియదర్శితో సహా ముగ్గురు ప్రధాన పాత్రలను పరిచయం చేస్తుంది. శ్రీ దేవి పేరు జాబిల్లిగా రివిల్ కాగా, హర్ష్ రోషన్ కేసు నంబర్ ద్వారా పరిచయం అయ్యారు. ఇది కథనానికి ప్రత్యేకతను జోడిస్తుంది. నేపథ్య సంగీతం ప్లజెంట్‌గా వుంది. ఈ సినిమా కథాంశం చట్టపరమైన ఆరోపణలో చిక్కుకున్న అబ్బాయి చుట్టూ వుంటుంది, న్యాయం, సత్యం కోసం పోరాటంగా వుంటుంది. బలమైన కథాంశంతో, ఈ చిత్రం ఆలోచింపజేసేదిగా ఉంటుందని, న్యాయ వ్యవస్థలో న్యాయం, న్యాయం కోసం అన్వేషణ గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని హామీ ఇస్తుంది.

## జనవరి 20న 'భైరవం' టీజర్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈరోజు మేకర్స్ భైరవం' టీజర్ అప్డేట్ ఇచ్చారు. జనవరి 20న టీజర్ లాంచ్ కానుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ లుక్స్‌లో కనిపించిన టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు.



## గ్రాండ్‌గా 'ప్రేమంటే' లాంచ్



ఎక్సయిటింగ్ లైనప్ తో అలరించబోతున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్ లో సినిమా చేస్తున్నారు. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా డెబ్యు చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ల పై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. మేకర్స్ 'ప్రేమంటే' అనే టైటిల్‌ను విడుదల చేశారు, రెండు టీ కప్పులు టెర్రస్‌పై వుంచి, ప్రశాంతమైన నగర రాత్రి వాతావరణాన్ని కలిగి ఉన్న ఎట్రాక్టివ్ పోస్టర్‌ను విడుదల చేశారు, "థ్రిల్-యూ ప్రాప్తిరస్తు" అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్ పీరియన్స్ చూస్తోంది. మూవీ టీం, ప్రత్యేక అతిథుల సమక్షంలో పూజా కార్యక్రమంతో ఈ చిత్రం ఘనంగా ప్రారంభమైయింది. రానా క్లాప్ ఇవ్వగా, సందీప్ రెడ్డి వంగా ముహూర్తపు షాట్ కోసం కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది.

## పావలా శ్యామలకు ఆకాష్ జగన్నాథ్ సాయం



ఆర్థిక ఇబ్బందులు, వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్. ఘట్ కేసర్ లోని ఉషా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ సొసైటీలో ఆశ్రయం పొందుతోంది పావలా శ్యామల. ఆమె పరిస్థితి తెలుసుకున్న ఆకాష్ జగన్నాథ్..అక్కడికి వెళ్లి ఆర్థిక సాయం అందించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న తనకు సాయం చేసిన ఆకాష్ కు పావలా శ్యామల కృతజ్ఞతలు చెబుతూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆకాష్ జగన్నాథ్ మంచి మనసుకు ఈ సాయం నిదర్శనంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఆకాష్ తల్వార్ అనే మూవీలో నటిస్తున్నారు.

# 130 కోట్లక్లబ్‌లో "సంక్రాంతికి వస్తున్నాం"



**అనీల్ రావిపూడి అంటే నిర్మాతల దర్శకుడు.. వెంకటేష్ అంటే నిర్మాతల హీరో. వీళ్లిద్దరూ కలిసి సినిమా చేస్తే కాసుల వర్షం పక్కా అనే నమ్మకాన్ని నిలబెట్టింది 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ సంక్రాంతి బరిలో నిలిచి.. సంక్రాంతి విన్నర్‌గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 2024లో మీడియం రేంజ్ సినిమాగా వచ్చిన హనుమాన్ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు ఆ రికార్డ్‌ను సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2025 సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన మూడు సినిమాల్లో సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు బ్లాక్ బస్టర్ సక్సెస్ టాక్ దక్కింది. ఫ్యామిలీ ఆడియన్స్ విడుదలైన రోజు నుంచి థియేటర్ల వద్ద క్యూ కడుతున్నారు. ఇప్పటికే రూ.130 కోట్ల వసూళ్లు క్రాస్ చేసింది. వీకెండ్ పూర్తి అయ్యేప్పటికి వసూళ్లు రూ.200 కోట్లను క్రాస్ చేసినా ఆశ్చర్యం లేదు. సినిమా తాజాగా మరో అరుదైన మైలు రాయిని క్రాస్ చేసిందని యూనిట్ సభ్యులు ప్రకటించారు.**

బుక్ మై షో ద్వారా సంక్రాంతికి వస్తున్నాం సినిమాకి 5 రోజుల్లోనే 20 లక్షల టికెట్లు బుక్ అయ్యాయి. ఈ వీకెండ్ పూర్తి అయ్యేప్పటికి ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. సినీ విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ సినిమా లాంగ్ రన్ పూర్తి అయ్యేప్పటికి 3.5 నుంచి 4 మిలియన్‌ల టికెట్లు బుక్ మై షో ద్వారా బుక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈమధ్య కాలంలో ఇంత స్పీడ్‌గా రెండు మిలియన్‌ల టికెట్లు బుక్ అయిన సినిమాలు చాలా అరుదుగా ఉంటున్నాయి. పుష్ప 2 సినిమా తర్వాత అంత స్పీడ్‌గా టికెట్లు బుక్ కావడం ఈ సినిమాకే అంటూ సినీ వర్గాల్లో, బాక్సాఫీస్ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. సంక్రాంతి సెలవులు ఆదివారంతో పూర్తి కానున్నాయి. ఏపీ, తెలంగాణలో ఆదివారం వరకు రికార్డ్ స్థాయి ఆక్యుపెన్సీ నమోదు కావడం కన్ఫర్మ్. సోమవారం నుంచి సినిమా బుకింగ్స్ ఎలా ఉంటాయి అనేది చూడాలి. వీకెండ్ పూర్తి అయిన తర్వాత వసూళ్ల జోరు కొనసాగితే కచ్చితంగా అత్యధిక వసూళ్లను సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఫ్యామిలీ ఆడియన్స్‌కి మరింత చేరువ అయ్యే విధంగా చిత్ర యూనిట్ సభ్యులు పోస్ట్ రిలీజ్ ప్రమోషనల్ ఈవెంట్స్, ప్రెస్ మీట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. సోషల్ మీడియాలో బుల్లి రాజు గురించి ప్రముఖంగా ప్రచారం చేయడంతో పాటు, వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కాంబో సీన్స్ గురించి ప్రముఖంగా చర్చ జరిగే విధంగా ప్రోమోలు వదులుతున్నారు.

మొదటి రోజే ఈ సినిమా భారత దేశంలో 45 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. రెండవ రోజు కూడా అదే హుషారుని కంటిన్యూ చేస్తూ 30 రోజుల్లో కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. రెండు రోజుల్లోనే ఈ మూవీ 77 కోట్లకు పైగా వసూలు చేసిందనే విషయాన్ని మూవీ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. ఇక ముచ్చటగా మూడవరోజు ఈ మూవీ 130 కోట్లకు పైగా కలెక్షన్లను కొల్లగొట్టి, వెంకీ మామకు బ్లాక్ బస్టర్ పొంగల్ అన్పించింది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా 4 రోజుల్లోనే ఏకంగా 131 కోట్ల గ్రాస్ ని రాబట్టింది అంటూ తాజాగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాతలు అఫీషియల్ గా ఓ పోస్టర్ ను రిలీజ్ చేశారు. దానిపై "ఎనీ సెంటర్... సింగల్ హ్యాండ్... విక్టరీ వెంకటేష్ బ్లాక్ బస్టర్ పొంగల్... ఫోర్? డేస్ వరల్డ్ వైడ్ గ్రాస్ 131 కోట్లు" అంటూ మూవీ 100 కోట్ల క్లబ్ లో చేరిందన్న విషయాన్ని వెల్లడించారు. మొత్తానికి వెంకీ మామ ఈ సంక్రాంతి 'ఓజీ'గా నిలవడం విశేషం.

### 'డాకు మహారాజ్' రికార్డును బ్రేక్

ప్రస్తుతం బుక్ మై షో టికెట్ల ట్రేసింగ్ ని చూసుకుంటే సంక్రాంతికి రిలీజ్ అయిన అన్ని సినిమాల్లో కంటే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకే ప్రేక్షకులు ఎక్కువగా ఆసక్తిని కనుమరుస్తున్నట్టుగా కనిపిస్తోంది. 2025 సంక్రాంతి కానుకగా రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' అనే పాన్ ఇండియా మూవీ, నందమూరి బాలకృష్ణ 'డాకు మహారాజ్', వెంకటేష్ 'సంక్రాంతి వస్తున్నాం' సినిమాలు రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. అందులో 'డాకు మహారాజ్' మూవీ నాలుగు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్ లోకి చేరి బాలయ్య ఖాతాలో మరో అరుదైన రికార్డును సాధించింది. అయితే బాలయ్యకు ఈ 100 కోట్ల క్లబ్లో చేరడానికి నాలుగు రోజులు పడితే, వెంకీ మామకు మూడు రోజులే పట్టడం విశేషం. ఈ మూవీ ఇంతే హుషారుగా మరిన్ని రోజులు థియేటర్లలో ఆడితే వెంకటేష్ కెరీర్ లోనే హయ్యెస్ట్ గ్రాసింగ్ సినిమాగా నిలవడం ఖాయం.

### మరింత అధ్వానంగా 'గేమ్ ఛేంజర్'

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకొచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది.కథ, కథనం ఏమీ బాలేదని ప్రేక్షకులు తేల్చేశారు. ఇక మెగా అభిమానులు సైతం ఈ సినిమాపై పెదవి విరుస్తున్నారు. సినిమా ఏమాత్రం బాలేదని మెగా అభిమానులు చెబుతున్నారు. సరైన కథతో సినిమాను తెరకెక్కించడంలో దర్శకుడు శంకర్ ఘోరంగా ఫెయిల్ అయ్యారనే మాటలు వినిపిస్తున్నాయి. కథ బాలేకపోవడంతో ప్రేక్షకులు పెదవి విరుస్తున్నారు. తెలిసిన కథే అయినప్పటికీ, కథను నడిపించడంలో వైవిధ్యం లేకపోవడం సినిమాకు మైనస్‌గా మారింది. ముఖ్యంగా సెకండాఫ్‌లో తర్వాత సినిమా మరింత నీరసం తెప్పించిందని అంటున్నారు. మెగా అభిమానులు దర్శకుడు శంకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామ్ చరణ్ తన పాత్రకు న్యాయం చేసినప్పటికీ, దర్శకుడు శంకర్ తన మార్క్ చూపించలేకపోయారని మెగా అభిమానులు ఫైర్ అవుతున్నారు. 'నానా హైరానా' సాంగ్ కూడా సినిమాలో పెట్టకపోవడాన్ని అభిమానులు తప్పుపడుతున్నారు. ఇక గేమ్ ఛేంజర్ కలెక్షన్ల విషయానికి వస్తే.. వరల్డ్?వైడ్?గా ఈ సినిమా మొదటి మూడు రోజుల్లో 89.6 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. ఫస్ట్ డే రూ.51 కోట్లు కలెక్ట్ చేసిన ఈ సినిమా 2వ రోజు గణనీయంగా తగ్గుముఖం పట్టింది. దాంతో రెండో రోజైన శనివారం రూ.21.6 కోట్లు మాత్రమే రాబట్టగలిగింది. మూడవ రోజైన ఆదివారం (జనవరి 12) న ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర రూ.17 కోట్ల నెట్ వసూళు మాత్రమే సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో మొత్తం మూడు రోజుల్లో గేమ్ ఛేంజర్ మూవీ నెట్ కలెక్షన్లు 89.6 కోట్ల రూపాయలకు చేరుకుంది. అయితే మూడో రోజు మాత్రం 65 శాతం కలెక్షన్స్ భారీగా పడిపోయినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే..గేమ్ ఛేంజర్ ఫస్ట్ డే గ్రాస్ వసూళ్లను మూవీ టీమ్ పెంచి చూపించిందనే సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతుంది.

## మార్చి 28న 'రాబిన్‌హుడ్'



హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్‌తో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు, గతంలో తనతో బ్లాక్‌బస్టర్ భీష్మ చిత్రాన్ని తీసిన వెంకీ కుడుముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల నితిన్ సరసన నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. రాబిన్‌హుడ్ మార్చి 28న థియేటర్లలోకి రానుంది, సమ్మర్ రిలీజ్‌లో ఇది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో నితిన్ స్లీక్ స్పెషల్ ఏజెంట్ అవతార్‌లో డైనమిక్‌గా కనిపించారు. సినిమా ప్రమోషన్స్ త్వరలో కిక్ స్టార్ట్ కానున్నాయి. కేతికాశర్మ నటించిన సెకండ్ సింగిల్ కొన్ని రోజుల్లో విడుదల కానుంది, ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు. ఫస్ట్ సింగిల్, గ్లింప్స్, మిగతా ప్రమోషనల్ కంటెంట్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించారు. కోటి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్.

## యువి క్రియేషన్స్‌లో వరుణ్ తేజ్, మేర్లపాకగాంధీ



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈరోజు తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు, ఈ సందర్భంగా, వరుణ్ తేజ్15వ మూవీ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రిలీజైయింది. హ్యూమరస్ అండ్ అడ్వంచరస్ చిత్రాలను రూపొందించడంలో పేరుపొందిన మేర్లపాక గాంధీ వరుణ్‌తేజ్15 చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఒక ప్రత్యేకమైన కొరియన్ కనెక్షన్‌ను చూపిస్తుంది, దీనిలో ఫైర్ డ్రాగన్ లోగోతో కూడిన జాడి, మంటలతో చుట్టుముట్టబడి వుంది. పోస్టర్ కొరియన్ టెక్స్ట్‌తో సీక్రెట్‌ని మరింత పెంచుతుంది. When haunting turns hilarious అనే ట్యాగ్ ప్రత్యేకంగా నిలుస్తుంది - ప్రేక్షకుల కోసం ఎంటర్టైనింగ్ అడ్వంచరస్ జర్నీని సూచిస్తుంది. మేర్లపాక గాంధీ థ్రిల్స్, హ్యూమర్ బ్లెండ్ చేస్తూ అద్భుతమైన స్క్రిప్ట్‌ను రాశారు. ఈ ఇండో-కొరియన్ హర్రర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ యూనిక్ క్యారెక్టర్‌లో కనిపించను న్నాడని పోస్టర్, ట్యాగ్‌లైన్ సూచిస్తోంది. తొలి ప్రేమ భారీ విజయం తర్వాత, వరుణ్ తేజ్ మరోసారి సెన్సేషనల్, బ్లాక్‌బస్టర్ సంగీత దర్శకుడు ఎస్. థమన్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సంవత్సరం మార్చిలో ప్రొడక్షన్ ప్రారంభం కానుంది. ఇది దర్శకుడు మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో వరుణ్ తేజ్ ఫస్ట్ కొలాబరేషన్. వరుణ్ తేజ్ గతంలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విమర్శకుల ప్రశంసలు పొందిన 'కంచె' సినిమా చేశారు. మేర్లపాక గాంధీ గతంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ హిట్ ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాన్ని తీశారు.



## చమటలు పట్టిస్తున్న నెపో కిడ్

సోషల్ మీడియాల్లో చురుగ్గా ఉండే వారికి ఆలయ. ఎఫ్ పరిచయం అవసరం లేదు. నటి పూజా భేడి నటవారసురాలు ఆలయ ఫర్నిచర్ వాలా బాలీవుడ్‌లో ప్రతిభావంతురాలైన నటి. తాను నటించిన తొలి సినిమాతోనే ఈ భామ అందరి దృష్టిని ఆకర్షించింది. జాన్వీకపూర్, ఖుషి కపూర్, అనన్య పాండే లాంటి భామలకు ఆరంభ చిత్రంతో వచ్చిన టాక్ కంటే, ఆలయ నటించిన మొదటి సినిమాకు మంచి పేరొచ్చింది. ప్రారంభ నటిగా ఆలయ ప్రతిభను క్రిటిక్స్ ప్రశంసించారు. అయితే తనకు మొదటి చిత్రం విడుదలైన తర్వాత ఆశించినన్ని అవకాశాలు రాలేదని నిర్మొహమాటంగా చెప్పింది ఆలయ. ఫర్నిచర్ వాలా. అయితే ఆలయ నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిమానులను నిరాశపరచదు. ఇటీవల ఈ భామ పోటీ ప్రపంచంలో ఇతర నెపో కిడ్స్‌కి ధీటుగా పోటీపడుతూ వరుస ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజా గా మరో కొత్త ఫోటోషూట్ ని ఆలయ షేర్ చేసింది. బికినీలో ఈ బ్యూటీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. ఆలయ రకరకాల భంగిమల్లో స్టన్నర్‌గా మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం అభిమానులు ఈ ఫోటోషూట్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. బాలీవుడ్ లో బంధుప్రీతి గురించి చాలా చర్చ సాగుతోంది. కానీ ఇతర నెపో కిడ్స్ లాగా, ఆలయ ఎందుకు ప్రజాదరణ పొందలేదో నాకు అర్థం కాలేదు అని ఒక అభిమాని రెడ్డిట్ లో వ్యాఖ్యానించాడు. ఆమె(ఆలయ) నిజానికి వారి కంటే చాలా బాగుంది. ఆమె బాగా నటించగలదు. నేను ఆలయ నటించిన మొదటి సినిమా చూశాను. ఆమె తన మొదటి సినిమాలోనే చాలా మంచి నటనను కనబరిచింది. అనన్య, సారా, జాన్వి కంటే ఆలయ ఎక్కువ అర్హురాలు అని నేను అనుకుంటున్నాను.. అని అన్నారు. ప్రముఖ నటి పూజా బేడి, వ్యాపారవేత్త ఫర్హాన్ ఫర్నిచర్‌వాలా కుమార్తె అయిన అలయ 2020లో సైఫ్ అలీ ఖాన్‌తో కలిసి %-%జవానీ జానేమాన్%-%తో బాలీవుడ్‌లో నటిగా రంగ ప్రవేశం చేసింది. తరువాత ఫ్రెడ్డీ, %ఱజీ% మొహబ్బత్, ఆల్మోస్ట్ ప్యార్, బడే మియాన్ చోటే మియాన్, శ్రీకాంత్ వంటి చిత్రాలలో నటించింది. తదుపరి కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ లో రూపొందనున్న డ్రామా సిరీస్‌లోను నటించనుంది. ఈ సిరీస్‌లో షనాయ కపూర్‌తో కలిసి అలయ నటిస్తుంది. రీతూ దర్శకత్వం వహిస్తారని తెలుస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.